మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 27 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## ట్యాప్ చేశామని చెప్పడం అహంకారమే

**కేటీఆర్ వ్యాఖ్యలకు మూల్యం చెల్లించక తప్పదు**

**ఫోన్ ట్యాపింగ్ నేరస్థులకు చిప్పకూడుతినిపిస్తాం**



- కేటీఆర్‌కూ అదే గతి
- జాతీయ నాయకత్వం కితాబు మనకు గర్వకారణం
- వందరోజుల పాలనలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం
- ఉద్యోగులకు ఠంచన్‌గా జీతాలు ఇస్తున్నాం
- వాల్మీకి బోయల సమస్యలు పరిష్కరిస్తాం
- గాంధీభవన్‌లో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి
- 92శాతం మందికి రైతు బంధు ఇచ్చాం: భట్టి విక్రమార్క

**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది ఫోన్‌లు విన్నామని కేటీఆర్ అంటున్నారని, అలా చేసి ఉంటే చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు. పొరపాట్లు చెయ్యొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. తప్పులు చేసినందుకే కొందరు అధికారులు జైలుకు వెళ్లారన్నారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటి కైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటన్నారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము మిగతా 2లో..

## 92శాతం మందికి రైతు బంధు ఇచ్చాం

### భట్టి విక్రమార్క

**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. గాంధీ భవన్‌లో జరిగిన పీఈసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మేనిఫెస్టో కమిటీకి సలహాలు ఇవ్వాలని నేతలకు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను నియమించి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏఐసీసీ మేనిఫెస్టోలోని 5 న్యాయ్ గ్యారంటీల ప్రచారాన్ని విస్తృతం చేస్తూ.. కేంద్రంలో తెలంగాణకు సంబంధించిన పెండింగ్ పనులను మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. దేశంలో తెలంగాణ మోడల్ పాలన మిగతా 2లో..

## లోయలో పడిన బస్సు.. 45 మంది మృతి..

**– గాయాలతో బయటపడ్డ 8 ఏళ్ల బాలిక – దక్షిణాఫ్రికాలో చోటు చేసుకున్న దుర్ఘటన**



**జొహెన్నెస్‌బర్గ్ మార్చి 23 (ప్రజా మంటలు):** దక్షిణాఫ్రికాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు వంతెనపై నుంచి అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 45 మంది మృతిచెందారు. 8 ఏళ్ల బాలిక ప్రాణాలతో బయటపడింది. ఈస్టర్ పండుగ కోసం చర్చికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. 165 అడుగుల లోతులో బస్సు పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. వెంటనే సహాయ చర్యలు చేపట్టినట్లు స్థానిక రవాణా శాఖ పేర్కొంది. మొత్తం 46 మందితో కూడిన బస్సు బోట్స్‌వానా నుంచి మోరియాకు బయలుదేరింది. కొండపై నిర్మించిన వంతెన మూలమలుపు వద్ద అదుపుతప్పడంతో బస్సు లోయలో పడ్డట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సైతం చనిపోగా, ప్రాణాలతో బతికున్న బాలికను సమీప ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, కొన్ని మృతదేహాలు గుర్తించలేనంతగా మంటల్లో కాలిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఘటన వివరాలను బోట్స్‌వానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.

### నిన్న అమెరికా, నేడు ఐరాస..

## కేజ్రీవాల్‌కు యూఎన్ మద్దతు



**ఐరాస మార్చి 29 (ప్రజా మంటలు):** భారత్ సహా ఎన్నికలు జరగనున్న అన్ని దేశాల్లో ప్రజల రాజకీయ, పౌర హక్కులకు రక్షణ ఉంటుందని భావిస్తున్నామని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ అన్నారు. ప్రతిఒక్కరికీ స్వేచ్ఛగా ఓటు వేసే వాతా వరణం ఉంటుందని ఆశిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయటంతో భారత్ లో నెలకొన్న రాజకీయ పరిస్థితులను ఓ విలేకరి ప్రస్తావించగా.. దుజారిక్ పై విధంగా స్పందించారు. కేజ్రీవాల్ అరెస్టుపై ఇప్పటికే జర్మనీ, అమెరిక మిగతా 2లో..

## భారాసకు మరో భారీ షాక్



- కేకే,కడియం, జీహెచ్ఎంసీ మేయర్‌లు కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం
- కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చింది
- దీనిని ఎవరూ కాదనలేని సత్యం
- కాంగ్రెస్‌లో చేరడంలో ఎలాంటి రాజకీయం లేదు:కేకే
- కడియంను పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్
- అంగీకరించిన కడియం, కావ్యలు

**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** సీఎం రేవంత్‌రెడ్డితో భారాస ఎంపీ కె.కేశవరావు (కేకే) భేటీ అయ్యారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి కేకే సీఎం వద్దకు వెళ్లారు. కాంగ్రెస్‌లో చేరతానని గురువారం ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మర్యాద పూర్వకంగా సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికలు, తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించినట్లు సమాచారం. త్వరలో తన కుమార్తె, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి కేకే కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఇటీవల కేశవరావు ఇంటికి మిగతా 2లో..

## రాధాకిషన్‌రావుకు 14 రోజుల రిమాండ్

**- ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం**



**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఉద్యోగ విరమణ అనంతరం అక్కడే మిగతా 2లో..



## సిరియాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

**- ఆ దేశ అతిపెద్ద నగరం అలెప్పోపై వైమానిక దాడులు**

**- 42 మంది మృతి**

**అలెప్పో (ప్రజా మంటలు):** హమాస్‌తో యుద్ధం కొనసాగుతోన్న వేళ సిరియా పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. అక్కడి అతిపెద్ద నగరమైన అలెప్పోపై చేపట్టిన వైమానిక దాడుల్లో దాదాపు 42 మంది మృతి చెందారు. వీరిలో 36 మంది సిరియా సైనికులేనని ఓ యుద్ధ పర్యవేక్షణ సంస్థ వెల్లడించింది. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం మొదలు ఆ దేశ సైన్యానికి ఈ స్థాయి ప్రాణనష్టం వాటిల్లడం ఇదే మొదటిసారి. అలెప్పో విమానాశ్రయం సమీపంలోని హెజ్‌బొల్లాకు చెందిన రాకెట్ కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని బ్రిటన్ ఆధారిత 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' తెలిపింది. ఇరాన్ అనుకూల మిగతా 2లో..

### ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తే

## మూల్యం చెల్లించాల్సిందే

**- ప్రభుత్వం మారినప్పుడు కఠిన చర్యలు తీసుకుంటాం - రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం మరోసారి నోటీసులు జారీ చేసింది. రూ.1,823 కోట్లు చెల్లించాలని కాంగ్రెస్‌కు ఐటీ నోటీసు రావడంపై పార్టీ మండిపడింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు తమను ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా ఇలాంటి కుట్రలు పన్నుతోందని మండిపడింది. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు ఐటీ రూ.1,823 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. తమపై ఐటీ విభాగం ప్రక్రియను నిలిపివేయాలని పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఐటీ శాఖ నుంచి వచ్చిన తాజా నోటీసులపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఈడీ, ఆదాయపు పన్ను వంటి కేంద్ర శాఖలు భాజపా ఆదేశాల మేరకే పని చేస్తున్నాయని ఆరోపించారు. "ప్రభుత్వం మారినప్పుడు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాము. మళ్లీ ఇలా మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు మళ్లీ ఐటీ నోటీసులు

- రూ.1800 కోట్ల పన్ను తాఖీదులు
- కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు కుట్ర
- ఐటీ నోటీసులపై దేశవ్యాప్త నిరసనలకు పిలుపు


**న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటీ విభాగం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1823 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటీ విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. మిగతా 2లో..

## బిహార్‌లో తేలిన ఇండియా కూటమి లెక్క

**- 26 స్థానాల్లో ఆర్జేడీ, 9 చోట్ల కాంగ్రెస్**

**పట్నా మార్చి 29 (ప్రజా మంటలు):** బిహార్‌లో ఇండియా కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం ఖరారైంది. ఆర్జేడీ, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మధ్య సీట్ల లెక్క తేలింది. మొత్తం 40 లోక్‌సభ స్థానాలకు గానూ 26 స్థానాల్లో ఆర్జేడీ పోటీ చేయనుంది. కాంగ్రెస్ 9 చోట్ల, వామపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు మిగిలిన ఐదు చోట్ల బరిలో దిగనున్నారు. కథియార్, కిషన్ గంజ్, పట్నా సాహిబ్, ససారాం, భాగల్‌పూర్, వెస్ట్ చంపారన్, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, మహరాజ్ గంజ్ సీట్లను కాంగ్రెస్‌కు కేటాయించారు. బెగుసరాయ్, ఖగారియా, అర్హ్, కరకట్, నలంద స్థానాల నుంచి వామపక్ష అభ్యర్థులు పోటీ చేయనున్నారు. మిగిలిన చోట్ల ఆర్జేడీ తమ అభ్యర్థులను పోటీలో నిలపనుంది. బిహార్లోని 40 స్థానాలకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19, 26, మే 7, 13, 20, 25, జూన్ 1 తేదీల్లో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానం దక్కించుకోగా.. ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీలకు ఒక్క స్థానం కూడా రాలేదు. భాజపాకు 17, జేడీయూ 16, ఎల్‌జేపీ 6 చోట్ల గెలుపొందాయి. ఎన్డీయే కూటమి తరఫున ఈ సారి భాజపా 17, జేడీయూ 16, చిరాగ్ పాసవాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఐదు చోట్ల, జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ ఆవామీ మోర్చా, లోక్ సమత పార్టీ (ఆర్‌ఎల్‌ఎస్‌పీ) చెరో స్థానంలో పోటీ చేయనున్నాయి.

## ప్రజా నాడి




## ఆ ఇద్దరూ కాళ్లు పట్టుకున్నా రానివ్వం

**పార్టీలో ఉంటూనే వెన్ను పోటు పొడిచారు**

**పిచ్చోని లెక్క ఆ ఇద్దరినీ నమ్మాను**

**రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలపై కెటిఆర్ విమర్శలు**

**చేవెళ్ల సమీక్షకు డుమ్మా కొట్టిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**



**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** ఇంటి దొంగలే బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచారని మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్నం మహేందర్ రెడ్డికి పార్టీ తక్కువేం చేయలేదని, అయినా ఆయన పార్టీని విడిచి వెళ్లిపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం చేవెళ్ల సెగ్మెంట్ పార్టీ నేతలతో ఆయన మాట్లాడుతూ రంజిత్ రెడ్డి చాలా మాటలు చెప్పాడని, చివరకు హ్యాండిచ్చి వెళ్లిపోయాడని అన్నారు. పిచ్చోని లెక్క ఆ ఇద్దర్నీ నమ్మినానని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బరిలో నిలబడి పోట్లాడదామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరినా, ఆయన స్వీకరించేలేదన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో సీనియర్ నేతలు కడియం, కేకే కాంగ్రెస్ లో చేరుతున్నారని కేటీఆర్ అన్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ రేపు వచ్చి ఇదే రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం. వాళ్లకుండా తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ఈ సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ డుమ్మా కొట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలిచిన

## కేసీఆర్‌ను వెన్నాడుతున్న పాపాలు

- యాదగిరిగుట్ట పేరు మార్చడమే మొదటి తప్పు
- దేవుడిపేరుతో అక్రమాలు,అవినీతికి తెగించారు
- కాళేశ్వరంలోనూ అక్రమాలు అనేకం
- ఫోన్ ట్యాపింగ్ ఏ రాష్ట్రంలోనూ లేదు
- ఫోన్ ట్యాపింగ్‌లో సుమోటో కేసు పెట్టాలి
- స్వయంగా కేటీఆరే తప్పు ఒప్పుకున్నాడు
- మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలు



**హైదరాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు):** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ గతంలో చేసిన పాపాలే.. ప్రస్తుతం ఆయన్ని చుట్టుముడుతున్నాయని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో కేసీఆర్ పాలనను ఈ సందర్భంగా ఆయన తూర్పార బెట్టారు. యాదగిరిగుట్ట పేరు మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు అని ఆయన స్పష్టం చేశారు. దేవుడిపేరుతో అక్రమాలు,అ వినీతికి తెగించారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాల వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే వర్షం.. వర్షం అంటే కాంగ్రెస్ పార్టీ అన్నట్లుగా ఉండేదని... కానీ కేసీఆర్ పాలనలో అలా లేదని చెప్పారు. ఎండిన పంటలను చూస్తుంటే ఏడుపు వస్తోందన్నారు. ఇక దేవుడి పేరు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సర్వనాశనం చేశారంటూ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. మా జిల్లాను నాశనం చేసి మళ్లీ ఏ మొఖం పెట్టుకోని నల్గొండ వస్తారంటూ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారులతో సైతం పాపపు పనులు చేయించారన్నారు. దీంతో ఆ పాపంలో భాగస్వామ్యులైన అధికారులు నిద్రపోవడం లేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికి ఇండ్లు ఇచ్చామని.. అయితే కేసీఆర్ ఎవరికి ఇండ్లు ఇచ్చారో ఎవ్వరికీ తెలియదంటూ కోమటిరెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## ట్యాప్ చేశామని చెప్పడం అహంకారమే

అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారన్నారు. వంద రోజులపాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల 4వ తేదీన, రెండో నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన వారందరినీ కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన ఇంటికి వచ్చి కలుస్తున్న ప్రజల సమస్యలు విని.. పరిష్కరిస్తు న్నామన్నారు. గత ప్రభుత్వం ఓట్లు వేసిన ప్రజలను బయట పెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్ రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయన్నారు. పదేళ్లుగా మోదీ ప్రధానిగా ఉండి మహబూబ్ నగర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. ఏం ముఖం పెట్టుకుని మహబూబ్ నగర్ లో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాల్మీకి బోయల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి హామీ ఇవ్వడం లేదన్నారు. వీరంతా మంత్రి పొన్నంతో కూర్చుని సమస్యలు చర్చించాలని అన్నారు.

**జాతీయ నాయకత్వం కితాబు మనకు గర్వకారణం: రేవంత్‌రెడ్డి**

బాగుందని జాతీయ నాయకత్వం కితాబు ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలిపించాలి.. ప్రజల్లో మంచి స్పందన ఉందని నేతలకు వివరించారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టుల్లో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

## 92శాతం మందికి రైతు బంధు ఇచ్చాం: భట్టి విక్రమార్క

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు. " ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉంది. మనం దేశంలోనే మంచి ఫలితాలు అందించాలి. వందరోజుల పాలన పట్ల ప్రజల్లో ఉన్న స్పందనను ప్రచారంలో వాడుకోవాలి. రైతు బంధు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. 92శాతం మంది రైతులకు రూ. 5,500 కోట్ల మేర రైతు బంధు పంపిణీ చేశాం" అని వివరించారు.

### ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తే

## మూల్యం చెల్లించాల్సిందే

చేయడానికి ఎవరూ ధైర్యం చేయకుండా కఠిన చర్యలు తీసుకుంటాము. ఇది నా హామీ" అని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.పన్ను డిమాండ్లు రద్దు చేసేందుకు సుదీర్ఘ న్యాయపోరాటానికి కాంగ్రెస్ సిద్ధమవుతోందని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా భాజపా వేలాది మంది నుంచి విరాళాలు పొందిందని, వారి ఆదాయపు పన్నును కూడా లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అధికారులు కాంగ్రెస్‌కు రూ.200 కోట్ల జరిమానా విధించి నిధులను స్తంభింపజేయడంతో పార్టీ ఇప్పటికే నిధుల కొరతను ఎదుర్కొంటోంది. హైకోర్టుకు వెళ్లినా ఉపశమనం దొరకలేదు. దీంతో కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

## నిన్న అమెరికా, నేడు ఐరాస.. కేజ్రీవాల్‌కు యూఎన్ మద్దతు

సైతం స్పందించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల వ్యవహారాన్నీ అగ్రరాజ్యం ప్రస్తావించింది. దీనిపై భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. ఇవి పూర్తిగా దేశ అంతర్గత విషయాలని.. ఆయా దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని దీటుగానే బదులిచ్చింది. ఈ విషయంలో ఇతర దేశాల జోక్యాన్ని ఏమాత్రం ఆమోదించబోమని తేల్చి చెప్పింది. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు ఇక్కడి చట్టాల ప్రకారమే నడుచుకుంటాయని పేర్కొంది. అమెరికా దౌత్యవేత్తకు సమన్లు కూడా జారీ చేసింది. ఇది జరిగిన ఒకరోజు వ్యవధిలోనే ఐరాస స్పందించడం గమనార్హం.

## సిరియాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

గ్రూపులకు చెందిన రక్షణ కర్మాగారాలను కూడా టార్గెట్ చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ ఘటనను సిరియా సైన్యం కూడా ధ్రువీకరించింది. ఇజ్రాయెల్‌తోపాటు స్థానిక తిరుగుబాటు దళాలు ఏకకాలంలో దాడులు చేశాయని పేర్కొంది. ఈ క్రమంలోనే సైనికులతోపాటు సాధారణ పౌరులూ మృతి చెందినట్లు ఆరోపించింది.తాజా దాడులపై ఇజ్రాయెల్ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. అంతకు కొన్ని గంటల ముందే సిరియా రాజధాని డమస్కస్ శివార్లలోనూ ఓ నివాస భవనం లక్ష్యంగా చేపట్టిన దాడిలో ఇద్దరు పౌరులు మృతి చెందారని స్థానిక మీడియా తెలిపింది. హెజ్‌బొల్లా సహా ఇరాన్ మద్దతుగల సాయుధ బృందాలకు కీలక స్థావరమైన సయిదా జైనాబ్ ప్రాంతంలో ఇది చోటుచేసుకున్నట్లు అబ్జర్వేటరీ వెల్లడించింది.

## కేసీఆర్‌ను వెన్నాడుతున్న పాపాలు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితబంధు, సీఎంఆర్ఎఫ్‌పై కమిషన్లు సైతం దండుకున్నారని గుర్తు చేశారు. అలాగే యాదగిరి గుట్టలో స్కాం జరిగిందని.. దీనిపై లోక్‌సభ ఎన్నికలు పూర్తైన తర్వాత విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే యాదాద్రి పేరు మళ్ళీ యాదగిరి గుట్టగా మారుస్తామని.. అయితే ఇది ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత దీనిపై ప్రభుత్వం జీవో జారీ చేస్తుందన్నారు. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు రహదారి కోసం ఆ ఊళ్లోని నివాసాలను సైతం కూల్చారని ఆరోపించారు. రూ. 2 వందల కోట్లు ఖర్చు చేస్తే ఆలేరు ప్రాజెక్ట్ పూర్తయ్యేదని.. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఏ రాష్ట్రంలో చూడలేదని తెలిపారు. అయితే కేసీఆర్ ఫక్తు రాజకీయ నాయకుడయ్యారని ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభివర్ణించారు. దాంతో ఆయన ప్రతీది రాజకీయ చేశారని విమర్శించారు. యాదగుట్టలో చేసిన పాపాలే కేసీఆర్‌కు తగిలిందని.. అందుకే బీఆర్ఆర్ పార్టీ ఖాళీ అవుతుందని.. ఆ క్రమంలోనే ఆయన మైండ్ బ్లాంక్ అయి ఏదేదో మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారు.రైతు బంధు 97 శాతం మంది రైతులకు పడ్డాయని మాజీ మంత్రి హరీష్ రావు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లేదని.. అందుకే టికెట్ ఇచ్చినా వద్దు అని ప్రకటిస్తున్నారని చెప్పారు. అయితే మేము గేట్లు తెరవలేదని.. కానీ మా పార్టీ గేట్లు పగలకొట్టి మరీ వచ్చి చేరుతున్నారని తెలిపారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో ఒక్కరూ కూడా మిగలరని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. కొత్త వాళ్లకు టికెట్ ఇవ్వడమంటే.. గెలిచే వాళ్లకు ఇస్తున్నారని.. అంతేకానీ.. పాత వాళ్లకు అన్యాయం చేయడం లేదని చెప్పారు. హైదరాబాద్ లాంటి లోక్‌సభ స్థానంలో గెలిచే బలమైన అభ్యర్థినే బరిలో నిలుపబోతున్నట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఫోన్ ట్యాపింగ్‌లో సుమోటో కేసు పెట్టాలి**

ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కెటిఆర్‌ను సుమోటోగగా కేసు పెట్టి అరెస్ట్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్లపై దాడులు జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాళ్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్‌మెంట్ టీంలు సినిమా హాళ్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్ల కు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్ట్రీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బడ్జెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమాను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగుతోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఇక పనిలో పనిగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయ పడుతున్నట్టు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలిపారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామంతా ఉన్నామన్నారు. హైదరాబాద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

## దానం అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ పునరాలోచన

### బొంతు రామ్మోహన్‌కు అవకాశం ఇచ్చే యోచన

హైదరాబాద్,మార్చి29(ప్రజా మంటలు): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడంపై కాంగ్రెస్ ప ఉనరాలోచనలో పడింది. ఆయన అభ్యర్థిత్వాన్ని మార్చాలని చూస్తోంది. ఆయన స్థానంలో బొంతు రామ్మోమన్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమమెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపిగా పోటీచేస్తే సరికాదని కాంగ్రెస్ భావిస్తోంది. ఇదేఅంశంపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా పోటీ చేస్తే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీ గుర్తుపై పోటీ చేస్తే లీగల్‌గా సమస్యలు వస్తాయన్నారు. కాగా, దానం కాంగ్రెస్‌లో చేరడంపై మొదటి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. తనను సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలపడంపై స్థానిక నాయకులు ఏ మాత్రం జీర్ణించు కోలేక పోతున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాకే పోటీ చేయాలని ఆ పార్టీ నేత రాజు యాదవ్ హైకోర్టులో కేసు వేసిన విషయం తెలిసింది. దానం పోటీపై ఆ పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## భారాసకు మరో భారీ షాక్

వెళ్లిన దీపా దాస్‌మున్షీ.. కేకేతోపాటు ఆయన కుమార్తెను పార్టీలోకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. వారు భారాసను వీడి కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం అప్పటి నుంచే జరుగుతోంది. తాజాగా గురువారం కేకే నిర్ణయంతో అది ఖరారైంది. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ వచ్చిందని, ఈ నిజాన్ని ఎవరూ కాదనలేరని బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం చేయాలన్న మాజీ సీఎం కేసీఆర్ స్లోగన్‌తోనే ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పారు. నిజానికి తెలంగాణ రాగానే ఆనాటి టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని చెప్పిన మాట కూడా వాస్తవమని అన్నారు. శుక్రవారం తన నివాసంలో కేశవరావు మీడియాతో మాట్లాడుతూ... 85 ఏళ్లున్న తాను 55 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని అన్నారు. సీడబ్ల్యూసీ మెంబర్‌గా, నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ తనకు చాలా ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కొంత ఆలస్యం చేయడం వల్ల ఆ పార్టీతో తనకు కొంత తేడా వచ్చిందని కేశవరావు చెప్పారు. తెలంగాణ గురించి కేసీఆర్ ఆలోచించక ముందే తాము ఆలోచించామని అన్నారు. తన కొడుకు విప్లవ కుమార్ కోరిక మేరకు ఆనాడు టీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. చాలా బాధతో తాను ఆనాడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. పాటలు, ధర్నాల వల్లనో తెలంగాణ రాలేదన్నారు. పార్లమెంట్‌లో ఫైట్ చేయడం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ కారణం తెలుసుకోని.. పార్టీని సరి చేసుకోవాలని చెప్పారు. ఆయన కుటుంబం పార్టీని నడుపుతుందన్న మెసేజ్ ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని దెబ్బతీసిందని చెప్పారు. యువకులను ముందు పెట్టి బీఆర్ఎస్ పార్టీని నడిపించాలని చెప్పారు. 13 ఏళ్ల తీర్థయాత్ర తర్వాత తాను తిరిగి సొంత ఇంటికి చేరుకునే సమయం వచ్చిందని వివరించారు. తన కూతురు శనివారం కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేశవరావు ప్రకటించారు. రాజకీయ అవకాశవాదంతో తాను పార్టీ మారట్లేదన్నారు. తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని కేసీఆర్ ఆ నాడు చెప్పారని.. కానీ మాటమీద ఎందుకు నిలబడలేదని ప్రశ్నించారు. విలీనం చేయకపోవడం కూడా పార్టీ మారాలన్న నిర్ణయానికి ఓ కారణమని చెప్పారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. కేసీఆర్‌ను కూడా ఇండియా కూటమిలో చేరమని సలహా ఇచ్చానని అన్నారు. బీఆర్ఎస్ విషయంలో తాను తప్పు చేస్తే మన్నించాలని కోరారు. తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని.. మళ్లీ ఎన్నికలొచ్చిన తర్వాత కాంగ్రెస్ నుంచి పోటీ చేయమంటే చేస్తానని కేశవరావు తెలిపారు. ఇదిలావుంటే ఉదయం కె తనకూతురుతో కలసి సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. పార్టీల చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మరోవైపు మాజీమంత్రి, ఎమమెల్యే కడియం శ్రీహరిని పార్టీఓకి రావాల్సిందిగా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ ఆహ్వానించారు. ఉదయం ఆమె మల్లురవి తదితర నేతలతో కలసి కడియం ఇంటికి వెళ్లారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో మాజీ ఉపముఖ్య మంత్రి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేయబోతున్నారు. కాంగ్రెస్ నేతలు వచ్చి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఆమె ఇప్పటికే వరంగల్ లోక్ సభకు బిఆర్ఎస్ నుంచి పోటీచేయబోవడాన్ని విరమించుకున్నారు. కడియం శ్రీహరి ఇటీవల బిఆర్ఎస్ పై వచ్చిన అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ వంటివి పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. కడియం కుటుంబం పార్టీ మార్పు బిఆర్ఎస్ పార్టీకి ఓ ఎదురు దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన అనుయాయులు, కార్యకర్తలతో చర్చించి పార్టలో చేరుతానని శ్రీహరి ప్రకటించారు.

## కాంగ్రెస్‌కు మళ్లీ ఐటీ నోటీసులు

లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు.2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇవే కారణాలతో దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

**'పన్ను ఉగ్రవాదాన్ని ఆపండి'..**

దిల్లీ: రూ.1823 కోట్లు చెల్లించాలని ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసు రావడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించింది.ఐటీ శాఖను ఉపయోగించుకుని కాంగ్రెస్ సహా భావసారూప్యత కలిగిన విపక్ష పార్టీలను కాషాయ పార్టీ లక్ష్యంగా చేసుకుంటోందని.. ఈ పన్ను ఉగ్రవాదాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐటీ శాఖ నుంచి వచ్చిన తాజా నోటీసులపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్, పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్‌లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.'పన్ను చట్టాలను భాజపా తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. అందుకు ఆ కాషాయ పార్టీ నుంచి రూ.4600 కోట్లు వసూలు చేయాలి. అసంబద్ధ కారణాలతో పాత రిటర్నులను తిరిగి తెరిచి కాంగ్రెస్ పార్టీపై ఐటీ శాఖ దుష్ప్రచారానికి పాల్పడుతోంది' అని అజయ్ మాకెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు విపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐటీశాఖను భాజపా పావుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తుందన్నారు.'ఎలక్టోరల్ బాండ్ల స్కాంను ఉపయోగించి భాజపా రూ.8200 కోట్లు వసూలు చేసింది. పన్ను ఉగ్రవాదం (జీలీ బివతీతీనీతీతిబఎ)లో ఆ పార్టీ నిమగ్నమైంది. కాంగ్రెస్‌ను ఆర్థికంగా కుంగదీసేందుకు ప్రయత్నం జరుగుతోంది. కానీ, మేం భయపడే ప్రసక్తే లేదు' అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారాన్ని కొనసాగిస్తుందని, పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం దిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఆ మరుసటి రోజే 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1800 కోట్లకుపైగా డిమాండ్ నోటీసులను ఐటీ పంపించింది.

**ఐటీ నోటీసులపై దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు**

దిల్లీ: సార్వత్రిక ఎన్నికల వేళ రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు రావడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఈ కీలక సమయంలో తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించింది.ఎన్నికలు జరగనున్న అత్యంత కీలక సమయంలో ఐటీ శాఖను తమపై ప్రయోగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడింది. ఇప్పటికే రూ.135 కోట్లు తమ ఖాతా నుంచి బలవంతంగా తీసుకున్నారని.. తాజాగా మరో 1,823.08 కోట్లు చెల్లించాలంటూ నిన్న నోటీసులు ఇచ్చారని పేర్కొంది. ఈ ఆర్థిక ఉగ్రవాదాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లో శనివారం (మార్చి 30న) పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసింది. ఈ చర్యలను ప్రజాస్వామ్యంపై దాడిగా పేర్కొన్న కాంగ్రెస్.. ఈ పన్ను ఉగ్రవాదాన్ని నిరసిస్తూ అన్ని పీసీసీల ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సూచించింది. సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరుతూ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అభ్యర్థుల సమక్షంలో నియోజకవర్గాల్లోనూ నిరసనలు చేపట్టాలని సూచించారు.అంతకుముందు ఈ అంశంపై కేసీ వేణుగోపాల్ ట్వీట్ చేశారు. నోటీసులు, ఖాతాలను స్తంభింపజేయడం వంటి చర్యలతో కాంగ్రెస్‌ను ఆర్థికంగా కుంగదీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పుడు రూ.1,800 కోట్లు పన్ను చెల్లించాలని నోటీసు ఇచ్చారన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమంటే ఇదేనా? ఎన్నికల సంఘం ఎందుకు మౌనప్రేక్షకుడిలా ఉంటోంది? భాజపాపై కూడా ఇదేరకమైన చర్యలు తీసుకుంటే వాళ్లు రూ.4,600 కోట్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ, వారిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని ఐటీ అధికారుల్ని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని.. ఈ చర్యకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని పేర్కొన్నారు.

## రాధాకిషన్‌రావుకు 14 రోజుల రిమాండ్

ఓఎస్డీగా సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్‌రావును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ)లో పనిచేసిన సమయంలో డీఎస్పీ(సస్పెండెడ్) దుగ్యాల ప్రణీత్‌రావు ఫోన్‌ట్యాపింగ్ ద్వారా ఇచ్చిన సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో రాధాకిషన్‌రావు బృందం అనధికారిక ఆపరేషన్లు చేపట్టిందనే ఆరోపణలున్నాయి. గురువారం ఉదయం నుంచి బంజారాహిల్స్ స్టేషన్‌లో రాధాకిషన్‌రావును విచారించిన దర్యాప్తు బృందం.. శుక్రవారం సాయంత్రం గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం కొంపల్లిలోని న్యాయమూర్తి నివాసంలో ప్రవేశపెట్టారు.

## సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**- కెటిఆర్‌పై హన్మకొండలో కేసు**

హనుమకొండ (ప్రజా మంటలు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పిసిసి నాయకుడు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి రూ.2,500 కోట్లను కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద వసూలు చేసి ఢిల్లీకి పంపించారని కెటిఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపి లోకి వెళతారని అబద్దాలు చెప్పి సిఎం స్థాయిని తగ్గించేలా మాట్లాడారని, తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కెటిఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో హనుమకొండ పోలీసులు కెటిఆర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి హైదరాబాద్ బంజారాహిల్స్‌కు కేసును బదిలీ చేశారు.

## ఆకుల రాలే కాలం ఇది

**పనికరాని ఆకులు చెత్తలో పడుతున్నాయి**

**కష్టకాలంలో ఉంటే ద్రోహం చేసి వెళుతున్నారు**

**పార్టీ వీడిన వారు కాళ్లు మొక్కినా వెనక్కి తీసుకోం**

**పార్టీని వీడుతున్న వారిపై మండిపడ్డ హరీష్ రావు**

సిద్దిపేట,మార్చి29 (ప్రజా మంటలు) :కష్టకాలంలోఉన్న సమయంలో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని, అలాంటి వారంతా పనికిరాని ఆకుల మాదిరిగా పార్టీని వీడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇవాళ మన పార్టీ నుంచి కొంతమంది నాయకులు బయటకు పోతున్నారు.. కార్యకర్తలు ఎవరూ వెళ్లడం లేదు. ఎవరైతే మధ్యలో మన పార్టీలోకి వచ్చారో.. పవర్ బ్రోకర్లు, అవకాశవాదులు పార్టీని విడిచి వెళ్లిపోతున్నారు. ఇప్పుడు ఎవడైతే పార్టీ నుంచి పోయారో.. రేపు కాళ్లు మొక్కినా పార్టీలోకి రానిచ్చేది లేదని పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఎట్టి పరిస్థితుల్లో వారిని పార్టీలోకి రానిచ్చే పరిస్థితి లేదు. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్టే. ఇది అన్యాయం కాదా..? ఏం తక్కువ చేసింది పార్టీ వారికి.. అన్ని అవకాశాలు ఇచ్చింది. పార్టీకి అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది ఆకులు రాలేకాలం.. ఇప్పుడు అట్లనే మన పార్టీలో నుంచి కొన్ని పనికిరాని ఆకులు చెత్తకుప్పలో కలిసి పోతున్నాయి. ఆకులు పోయాక మళ్లీ కొత్త చిగురు వచ్చి ఆ చెట్టు వికసిస్తుంది. కొన్ని ఆకులు పోయినట్టు కొంతమంది నాయకులు పోవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం, ఈ ప్రాంతం కోసం పని చేసేపార్టీ. అసలు రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? ఉద్యమంలో జై తెలంగాణ అనలేదు. ఇప్పుడు కూడా అనడం లేదు. కనీసం ఏనాడైనా అమరవీరుల స్థూపం వద్ద రెండు పూలు పెట్టలేదు. తెలంగాణ మీద ప్రేమ లేదు ఆయనకు. తెలంగాణ కోసం పోరాడింది మనం. రాజకీయంగా లబ్ది పొందేందుకు వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అడ్డా.. మెదక్ ఎంపీ స్థానంలో ఇప్పుడు కూడా బీఆర్ఎస్ గెలిచి తీరాల్సిందే. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో పట్టున పది మంది లేకున్నా.. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి.. రానే రాదు కానే కాదు అన్న తెలంగాణ తెచ్చి పెట్టిండు. తెలంగాణ వస్తదంటే ఆ రోజు ఎవరూ నమ్మలేదు.. కానీ కేసీఆర్ తెలంగాణను తెచ్చిపెట్టిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## ఆ ఇద్దరూ కాళ్లు పట్టుకున్నా రానివ్వం



తర్వాత.. రంజిత్ రెడ్డి ఫోన్ చేసి ఏదేమైనా సరే.. అడ్వాన్స్‌గా ఎన్నికలకు పోవాలి.. ఫస్ట్ మీటింగ్ చేవెళ్లలో పెట్టి నన్ను అభ్యర్థిగా డిక్లేర్ చేస్తే పనిలో పడుతాను.. చేవెళ్లలో గెలిచి చూపించాలి. ఇక అందరికీ ఫోన్ చేసి తెలంగాణ భవన్‌లో మీటింగ్ పెట్టాం. అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తల సమావేశాలు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాం. అన్ని నియోజక వర్గాల్లో తిరుగుదాం అని నిర్ణయించుకున్నాం. నేనే చేవెళ్ల అభ్యర్థిని రంజిత్ రెడ్డి మీడియాతో చెప్పారు. ఇక తెలంగాణ భవన్ నుంచే చేవెళ్ల, పరిగి పర్యటనకు రంజిత్ రెడ్డితో కలిసి కారులో బయల్దేరాం. మన్నెగూడ వద్ద పట్నం మహేందర్ రెడ్డి కారు ఎక్కారు. ముగ్గురం కలిసి పోతుంటే.. మహేందర్ రెడ్డికి నీ మీద పుకార్లు వస్తున్నాయి అని చెప్పాను అని కేటీఆర్ తెలిపారు. ఇక పరిగి, చేవెళ్ల మీటింగ్స్‌లో నా కంటే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీని పొల్లుపొల్లు తిట్టారు. పరిగిలో నాలుగైదు వేల మంది మీటింగ్‌లో ఉన్నారు. కారులో చెప్పిన ముచ్చట కార్యకర్తల ముందు చెప్పమని పట్నం మహేందర్ రెడ్డికి సూచించాను. కాంగ్రెస్‌లోకి పోతున్నట్లు నా మీద పుకార్లు వస్తున్నాయి. నా ఒక్కని మీద వస్తలేవు.. రంజిత్ రెడడి మీద కూడా వస్తున్నాయి అని మహేందర్ రెడ్డి అన్నారు. ఇక ఇద్దరు లొల్లి పెట్టుకున్నారు. ఆస్కార్ అవార్డు కంటే ఎక్కువగా యాక్టింగ్ చేశారు. నేను ఇద్దర్నీ నమ్మాను. అద్భుతమైన స్పీచ్‌లు ఇచ్చారు. చూస్తే 15 రోజుల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించారు అని కేటీఆర్ తెలిపారు. 2014లో విశ్వేశ్వర్ రెడ్డిని పట్టుబట్టి పార్టీలోకి తీసుకొచ్చాను. ఆయనకు ఏమైందో తెలియదు కానీ కాంగ్రెస్‌లోకి వెళ్లారు. 2018లో విశ్వేశ్వర్ రెడ్డిని ప్రజలు ఓడగొట్టారు. 2018లో రంజిత్ రెడ్డి కొత్త వ్యక్తి అయినా మీరందరూ ఆశీర్వదించి గెలిపించారు. ఇవాళ రంజిత్ రెడ్డి ద్రోహం చేశారు. బయటివాడు మోసం చేస్తే బాధ అనిపించదు. నీతోనే నీడలాగా తిరిగి, నీతోనే అన్ని మంచి మాటలు చెప్పి, కష్టకాలంలో ఉంటామని మాట చెప్పి.. కవిత అరెస్టు అయినరోజే నవ్వుకుంటా రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాన్ని మనం తప్పకుండా తీర్చుకోవాలి. రాజకీయాల్లో ఎవరికీ అధికారం శాశ్వతం కాదు. అధికారం పోగానే తమ స్వీయ ప్రయోజనాల కోసం ద్రోహం చేసి పోతున్నారు. చందన్‌వెల్లిలో రంజిత్ రెడ్డినే పరిశ్రమలు తెచ్చారట. కాలే యాదయ్య, అవినాష్ రెడ్డి సహకారం లేకుండానే పరిశ్రమలు తీసుకొచ్చానని రంజిత్ రెడ్డి అంటున్నారు. ఇంతకంటే సిగ్గుచేటు ఉండదు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అంటూ పట్నం మహేందర్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రచారంలో పాల్గొన్నాను. 4 స్థానాల్లో గెలిచాం. కుల్కచర్లలో మీటింగ్ చూసిన తర్వాత పరిగి ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలుస్తారని అనుకున్నాను. అంత జోష్, ఉత్సాహం ఉండే. స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాం. వికారాబాద్‌లో కూడా తండోపతండాలుగా వచ్చారు. కానీ ఏం జరిగిందో తెలియదు కానీ స్వల్ప తేడాతో ఓడిపోయాం. తాండూరులో గెలుపు ఏకపక్షంగా ఉంటుందనుకున్నా. ఎందుకంటే మహేందర్ రెడ్డిని బిజీగా పెట్టాం. పోటీ లేదు. ఎదురు లేదనుకున్నాం.. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అని పెద్దలు చెబుతారు. మంత్రిని చేశాం.. ఇక లొల్లి పెట్టడు అనుకున్నాం. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డికి సహకరిస్తడు అనుకున్నాం. కానీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత ఆ రెండు నియోజకవర్గాల్లో అడ్డా పెట్టి, పార్టీలోనే ఉండుకుంటూ వెన్నుపోటు పొడిచి మన నాయకులను ఓడగొట్టారు. మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఓటమికి మన వాళ్లే కారణం అనేది అక్షర సత్యం. మోసం పోయాం అని కేటీఆర్ తెలిపారు.

# ఇప్పుడు 'గల్ఫ్' ఎటువైపు - 'గల్ఫ్' పై కాంగ్రెస్ ఆశలు
## ఇప్పటికైనా తమ అవసరాలను గుర్తించాలని కార్మికుల కోరిక

హైదరాబాద్ మార్చ్ 28 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల ఓటు బ్యాంకు ప్రభావం ఎలా ఉండబోతుంది అనే అంశంపై ఇటీవల ఒక ప్రాథమిక పరిశీలన జరిగింది. గతంలో రాజకీయ వ్యూహకర్తలు ప్రశాంత్ కిశోర్, సునీల్ కొనుగోలు టీములు, వివిధ సర్వే సంస్థలు చేసిన విశ్లేషణలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరిగింది.

తెలంగాణ లోని నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జహీరాబాద్, మెదక్, వరంగల్, హైదరాబాద్ ఎనిమిది లోక్ సభ నియోజకవర్గాల పరిధిలోని 'గల్ఫ్ మైగ్రేషన్ కారిడార్' నుంచి ప్రస్తుతం ఎంత మంది గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్నారు, విదేశీ మారక ద్రవ్యం ఎంత పంపించారు, గత పదేళ్లలో ఎంత మంది గల్ఫ్ నుంచి వాపస్ వచ్చారు, వారి పునరావాసం ఎలా ఉన్నది, గల్ఫ్ కార్మికుల ప్రధాన సమస్యలు ఏం ఉన్నాయి, రేషన్ కార్డులలో, ఓటర్ లిస్ట్ లో గల్ఫ్ కార్మికుల పేర్లు ఏ మేరకు తొలగించారు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన వారు కానీ, వారి కుటుంబ సభ్యులు కానీ సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లాంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మేరకు చురుకుగా పాల్గొన్నారు, ఎంతమంది గెలుపొందారు, వారి రాజకీయ చైతన్యం ఏ మేరకు ఉన్నది అనే విషయాలను పరిశీలించడం జరిగింది.

2023 డిసెంబర్ 7న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలలో కొంతవరకు నెరవేర్చింది. గల్ఫ్ దేశాలలో మృతిచెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపును ఇటీవల వేములవాడలో ప్రారంభించింది. రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ (బీఆర్ఎస్), కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చెప్పుకోదగ్గ సంక్షేమ కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. దేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయి. కేరళ, పంజాబ్ లాంటి రాష్ట్రాల కంటే మెరుగైన ఎన్నారై పాలసీ (ప్రవాసి విధానం) తెస్తామన్న కేసీఆర్, కేటీఆర్ ల హామీలు అటకెక్కాయి. విదేశీ పెట్టుబడులు, ఎన్నారైల పెట్టుబడులపై ఉన్న ప్రేమ ప్రవాసి కార్మికులపై లేదు. గల్ఫ్ నుంచి వాపస్ వచ్చిన వారిని ఆదుకోవడానికి కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎలాంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టలేదు.

**ప్రధాని మోదీకి గల్ఫ్ కార్మికులు రాసిన బహిరంగ లేఖ**

ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమం, కేంద్ర ప్రభుత్వ పక్షాన సౌకర్యాల కల్పన, హక్కుల గురించి వలస కార్మిక నాయకులు బహిరంగ లేఖ రాశారు. గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, 'గల్ఫ్ కాంగ్రెస్' అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయకులు సయిండ్ల రాజిరెడ్డి, ఎం. నాగభూషణంలు లేఖపై సంతకాలు చేశారు.

గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని భారత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. 2023లో 125 బిలియన్ యుఎస్ డాలర్ల (10 లక్షల 25 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారకాన్ని భారతదేశం పొందింది. ఇది భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 3.4 శాతం. భారత్ పొందే విదేశీ మారకంలో సగానికి పైగా గల్ఫ్ దేశాల నుంచే లభిస్తున్నది. గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ భారతదేశానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని మిమ్ములను కోరుతున్నాము.

గత పదేళ్లలో మీరు ప్రధాన మంత్రి హోదాలో సౌదీ అరేబియా, యూఏఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో పర్యటించారు. భారత్ – గల్ఫ్ దేశాల మధ్య మీరు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలలో వ్యాపార వాణిజ్య ఒప్పందాలే ఎక్కువ. గల్ఫ్ వలస కార్మికుల సామాజిక భద్రత, సంక్షేమం గురించి పెద్దగా పట్టించుకోలేదు.



కరోనా సందర్భంగా వందే భారత్ ఫ్లయిట్స్, చార్టర్డ్ ఫ్లయిట్స్ లలో విదేశాల నుంచి భారత్ కు వచ్చిన మన పౌరుల నుంచి రెండింతలు, మూడింతలు విమాన చార్జీలు వసూలు చేయడం వలన పేద వలస కార్మికులు నష్టపోయారు. కరోనా సందర్భంగా హడావిడిగా వాపస్ వచ్చిన ప్రవాసి కార్మికులకు గల్ఫ్ దేశాల కంపెనీ యాజమాన్యాల నుంచి రావలసిన ఉద్యోగ అనంతర ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) పొందేందుకు న్యాయ సహాయాన్ని అందించండి.

భారత ప్రభుత్వం ఈ క్రింది విషయాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాము.

– ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలి. బీమా సౌకర్యం అందరికీ ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి.

–విదేశీ మారకద్రవ్యం పంపేవారికి బంగ్లాదేశ్ ప్రభుత్వం రెండున్నర శాతం ప్రోత్సాహకం ఇస్తున్నది. భారత ప్రభుత్వం కూడా ఈదిశగా ఆలోచించాలి.

– హైదరాబాద్ లో సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్ లు (రాయబార కార్యాలయాలు) ఏర్పాటుకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి. ఇటీవలనే యూఏఈ కాన్సులేట్ ను ఏర్పాటు చేశారు.

– గల్ఫ్‌లోని భారతీయ వలస కార్మికులకు బీమా, పెన్షన్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలి.

– వాపస్ వచ్చిన వలసదారుల కోసం పునరేకీకరణ, పునరావాసం పథకాన్ని రూపొందించండి.

– ఎమిగ్రేషన్ యాక్టు 1983 ని ఆధునికీకరించాలి. చాలా ఏళ్లుగా న్యూ ఎమిగ్రేషన్ బిల్ పెండింగ్ లో ఉన్నది.

– ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలను క్రమం తప్పకుండా సమీక్షించడానికి గల్ఫ్ దేశాలతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలి.

– విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారందరికీ ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ–డిపార్చర్ ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ – పీడీఓటి ని నిర్బంధంగా అమలు చేయాలి.

– భారత దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి.

– భారతదేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోటా అమలు చేయాలి.

– ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కార్మికులు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్న వారిని లబ్ధిదారులుగా పరిగణించాలి. రేషన్ కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలకు వారిని దూరం చేయొద్దు.

**సీఎం ను కలిసిన గల్ఫ్ ఎన్నారైలు**

కాంగ్రెస్ పార్టీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీపీసీసీ ఎన్నారై విభాగం ప్రతినిధులు, గల్ఫ్ సంఘాల నాయకులు మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చేనందుకు జీవో విడుదల గురించి కసరత్తు చేయాలని సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను రేవంత్ రెడ్డి వెంటనే ఆదేశించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు, ఎన్నారైల సంక్షేమ బోర్డు, హెల్ప్ లైన్ ఏర్పాటు, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు హామీల అమలుపై దృష్టి పెట్టాలని చేయాలని వారు కోరారు. దుబాయి పర్యటనకు రావాలని ఆహ్వానించారు.

ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్, గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, ఓమాన్ లోని ఇండియన్ సోషల్ క్లబ్ తెలంగాణ విభాగం అధ్యక్షులు గుండేటి గణేష్, నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్ పర్సన్ సిస్టర్ లిసీ జోసెఫ్ లు గల్ఫ్ సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు ఆ బృందంలో ఉన్నారు.

---

## ఊసరవెల్లి కన్నా అధ్వాన్నం వివేక్ రాజకీయం
### ఆస్తులు కాపాడుకునేందుకే కొడుక్కు టిక్కెట్
### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఘాటు విమర్శలు



మందమర్రి, మార్చి 29 (ప్రజా మంటలు): బీఆర్ఎస్‌ను కుటుంబ పాలన అని విమర్శించిన ఎమ్మెల్యే వివేక్.. తన కుటుంబంలో ఇద్దరికి ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన కాదా అని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రశ్నించారు. ఆస్తులను కాపాడుకునేందుకే ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా వివేక్ కుటుంబం పార్టీలు మారుతూ అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గంలోని మందమర్రిలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి బాల్కసుమన్ ప్రచారం నిర్వహించారు. గత 50 ఏండ్లుగా వివేక్ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తే ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీ కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది ఆగర్భ శ్రీమంతుడికి, భూగర్భ గని కార్మికుడికి మధ్య జరుగుతున్న పోటీ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందరని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తనకు సింగరేణి బొగ్గు కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ఎన్నికలు రాగానే వలస పక్షులు వస్తుంటారని, తాము గెలవడానికి గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థిది వారసత్వ రాజకీయమని, గత 50 ఏండ్లుగా పదవులు అనువిస్తూ వివేక్ కుటుంబం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వాళ్ల ఆస్తుల రక్షణకు ఎన్ని పార్టీలైనా మారుతారని, ఎన్నికల్లో గెలిస్తే ప్రజల మధ్య ఉండకుడా.. వ్యాపారాలు, పరిశ్రమలు చూసుకుంటూ హైదరాబాద్‌లో ఉంటారని విమర్శించారు.

## స్క్రాప్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, మార్చి 29 (ప్రజామంటలు): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాళ్లగూడ రోడ్లో ఉన్న ఓ స్క్రాప్ దుకాణంలో శుక్రవారం అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, పక్కనే సిలిండర్ గోదాం ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్
### మెట్రోలో 5.28 లక్షల మంది రాకపోకలు



హైదరాబాద్, మార్చి 29 (ప్రజామంటలు): ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా మెట్రో రైళ్లలో అర్ధరాత్రి వరకు ప్రయాణికులు రాకపోకలు సాగించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ నేపథ్యంలో మెట్రో అధికారులు రైళ్ల సమయాన్ని అదనంగా పొడిగించారు. ఈ మేరకు చివరి రైలును అర్ధరాత్రి 12.15 గంటల వరకు నడిపించారు. కాగా, రాత్రివేళ ప్రవేశం కల్పించిన నాగోలు, ఉప్పల్ స్టేడి, ఎన్‌జీఆర్ఐ స్టేషన్ల నుంచి ప్రయాణికులు తరలివెళ్లారు. కేవలం ఉప్పల్ స్టేడియం నుంచే దాదాపు 28వేల మంది ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు. రోజువారీ ప్రయాణికులు 5 లక్షల మంది ఉండగా.. బుధవారం మ్యాచ్ సందర్భంగా 5.28 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఇదిలా ఉండగా, మ్యాచ్ ముగిసిన వెంటనే ఉప్పల్ స్టేడియం స్టేషన్ వద్ద రద్దీ ఎక్కువగా ఉండడంతో 20 నిమిషాల పాటు మెట్రో ప్రవేశద్వారం మూసివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది ఆర్టీసీ బస్సుల ద్వారా సికింద్రాబాద్‌కు చేరుకుని అక్కడి నుంచి తమ గమ్యస్థానాలకు చేరారు.

## పంటలు వేసుకుంటే నీళ్లిస్తామని మోసం
### ఎండిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



సూర్యాపేట, మార్చి 29 (ప్రజామంటలు): ఎస్సారెస్పీ కింద నీళ్లు ఇస్తాం పంటలు వేసుకోండని చెప్పి మరి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలేదర్శనమిస్తున్నాయని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి, మొండి కుంట తండా గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం, ప్రాజెక్టులు, నీళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదన్నారు. ఎస్సారెస్పీ కింద కాళేశ్వరం నీళ్లతో గత నాలుగేళ్లుగా వరుసగా రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది. రైతులు కోట్ల రూపాయల అప్పుల్లో కురుకుపోయారు. ఆయినా ప్రభుత్వానికి సోయిలేదని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆరోపించారు. రైతుల తరఫున పేగులు తేగేదాక దాక కొట్లాడుతామని స్పష్టం చేశారు .ప్రభుత్వం మెడలు వంచి నష్టపరిహారం అందించేంతవరకు మా పోరాటం ఆగదు. ఈ సమయంలో కూడా కాళేశ్వరం లో నీళు ఎత్తి పోసి నీళ్లు అందించే అవకాశం వున్నా కావాలని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు.

జిల్లా మంత్రులు ఎండిన పొలాల వద్దకు పోకుండా రేవంత్ బూట్లు తుడుస్తున్నారని ఘాటుగా విమర్శించారు. జిల్లా మంత్రులు? కోమటిరెడ్డి లాంటి చిల్లర నాయకుడుకి కేసీఆర్‌ని విమర్శించే స్థాయి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కరువు పైన సర్వే చేయించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, తదితరులు ఉన్నారు.

## కడియం శ్రీహరి నమ్మకద్రోహి
### పార్టీలో చీడపురుగులా చేరాడు
### దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
### వరంగల్ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



వరంగల్, మార్చి 29 (ప్రజామంటలు): ఎమ్మెల్యే కడియం శ్రీహరి నమ్మకద్రోహి అని, ఆదరించిన పార్టీని అవమానించారని వంగల్ బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కడియం కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తరవాతనే కడియం పార్టీ మారాలన్నారు. కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆయన ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు. ఆయన ఎంతో మందిని బలిపశువులను చేశారని విమర్శించారు. కడియం కావ్య తీరు బాధ కలిగించిందని చెప్పారు. శ్రీహరి నమ్మక ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వరంగల్‌లో జరుగుతున్ పరిణామాలకు కడియం బాధులని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా రాజకీయాలను కడియం భ్రష్టుపట్టించాని ఫైర్ అయ్యారు. గులాబీ కోటలో చీడపురుగులా కడియం చేరారని విమర్శించారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కడియం శ్రీహరి తన కుమార్తెతో కలిసి పార్టీ మారుతున్నారని తెలియడంతో.. బీఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీహరి ఫొటోలను తొలగించారు. ఫెక్సీలపై ఉన్న ఆయన ఫొటోలపై పార్టీ స్టిక్కర్లను అంటించారు. కడియం డౌన్‌డౌన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## మానుకోటలో గులాబీ జెండా ఎగరేస్తా
### మాలోత్ కవిత

మహబూబాబాద్, మార్చి 29 (ప్రజా మంటలు): తాను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు వచ్చిన వార్తలపై మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని కవిత తేల్చిచెప్పారు. మహబూబాబాద్ ఎంపీ బరిలో ఉన్నానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గెలిచే స్థానాల్లో మహబూబాబాద్ ఒకటి.. కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తానని కవిత తేల్చిచెప్పారు. పార్టీ మార్పు వార్తలను ఆమె తీవ్రంగా ఖండించారు. మానుకోటలో మరోమారు గులాబీ జెండా ఎగురేస్తానని చెప్పారు. తనను ఆదరించిన గులాబీ పార్టీలోనే ఉంటానని అన్నారు.



# బిఆర్ఎస్‌కు పొగపెడుతున్న రాజకీయాలు !



రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్దతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని బేరీజు వేసుకుంటున్నారు. కెసిఆర్ నేర్పిన సిద్ధాంతం ఇది. ఆయన నేర్పిన సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యే నను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ ముద్ర వేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గ సిగ్గ అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలుచెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. కానీ ప్రచారంలోనే అభివృద్ధిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వి యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్ అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. బిఆర్ఎస్ విషయంలో ఇదే జరిగింది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈ కాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి కెసిఆర్ ..కేవలం కుటుంబ పాలనకు తెరతీసారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్రంగా ప్రభావం చూపింది. అందుకే కాంగ్రెస్, బిజెపలను లక్ష్యంగా చేసుకుని వారి విమర్శలను గట్టిగా తిప్పికొట్టినా ప్రజలు నమ్మడం లేదు. అందుకే నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. లేదా బిజెపిలో చేరుతున్నారు. ఈ రెండు పార్టీల క్ష్యం ఒక్కటే. బిఆర్ఎస్‌ను దెబ్బతీయడం. దీనిని దెబ్బతీసినా ప్రజల్లో సానుభూతి లేదు. అయ్యో కెసిఆర్ అని ఏ ఒక్కరూ అనడం లేదు. ఎందుకంటే స్వయంకృతం తప్ప మరోటి కాదు. ప్రజల్లో సానుభూతి లేకుండా చేసుకున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బిఆర్ఎస్ మాత్రమే. గతంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న పార్టీలన్నీ మళ్లీ ప్రజల్లో నిలవగలిగాయి.

అందుకు టిడిపి, కాంగ్రెస్, బిజెపిలను చూస్తే తెలుస్తుంది. ఇకపోతే కెసిఆర్ వద్ద అధికారం ఉన్నా ఇంతకాలం నేతలు అణగిమణిగి ఉన్నారు. అధికార పార్టీలో ఉండాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రజల సమస్యలను, ప్రజాప్రతినిధుల నుంచి తెలుసుకునే ప్రయత్నం ఏనాడూ కుటుంబ సభ్యులు చేయలేదు. అందుకే అధికారం పోవడంతో కెసిఆర్ రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. దానం నాగేందర్ కావచ్చు...కెకె కుటుంబం కావచ్చు..కడియం కుటుంబం కావచ్చు.. అందరిదీ ఒకటే అనుభవం. ఇందులో ఓ మంచి ప్రయత్నం ఏమంటే కెకె నేరుగా కెసిఆర్‌ను కలసి పార్టీ మారే విషయం చెప్పారు. ఆయన నిజంగానే అభినందనీయుడు. ఈ క్రమంలోనే తెలంగాణలో వలసల రాజకీయం తారాస్థాయిలో ఉంది. అధికార పార్టీలోకి ప్రతిపక్షాల నాయకులు ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు జంప్ చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు జరుగుతున్న పరిణామాలు గులాబీ పార్టీ అధినాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఓ స్థాయి నేతలు వెళ్లడం వేరు... ఇప్పుడు ఏకంగా లోక్‌సభ బరిలో ఉన్న నేతలు వెళ్లిపోవడం మింగుడుపడటం లేదు. కేకే, ఆయన కుమార్తె, కడియం ఆయన కుమార్తె కావ్యలు మూకుమ్మడిగా మరికొందరితో కలిసి చేయి అందుకోవడం తట్టుకోలేక పోతున్నారు. ఇదంతా ఎందుకు జరుగుతుందన్న ఆత్మవిమర్శలు చేసుకోకుండా విమర్శలకు దిగడం ద్వారా బిఆర్ఎస్ మరితం పలుచన అవుతోంది. శూన్యం నుంచే సునామీ సృష్టించిన కేసీఆర్ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలకు బెదిరిపోతారా అంటు కెటిఆర్ ప్రశ్నించడం చూస్తే ఆయన ఎంత అవివేకి అన్నది తెలుస్తుంది. రాజకీయాల్లో మన సమయం వచ్చినప్పుడే అడుగులు వేయాలి. వేసిన అడుగులు బలంగా ఉన్నాయా లేదా అన్న విచోణ చేయాలి. లేవంటే అది మన దృష్టి లోపంగా తెలుసుకోవాలి. ఈ నిజాన్ని బిఆర్ఎస్ తెలుసుకుంటే మంచిది.

---

## ఈ సారైనా గల్ఫ్ కార్మికుల గోసను ప్రభుత్వం పట్టించుకోంటుందా ?

**ఆగమౌతున్న వలస కార్మికుల బతుకులు**

**ప్రచారానికే పరిమితం అవుతున్న ప్రజాప్రతినిధులు**

**నిజామాబాద్ లో గల్ఫ్ ఓటు బ్యాంకు ప్రభావం - పరిశీలన**

**హైదరాబాద్ మార్చ్ 28 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) :** భారతదేశం నిండి గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళే కార్మికులలో, కేరలా తరువాత తెలంగాణ వారిదే ఎక్కువ సంఖ్య. అందులో కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల నుండి మరి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. బతుకుతెరువు కొరకు అక్కడికి వెళ్ళిన అనేక బడుగు జీవుల బతుకులు ఆగమయ్యాయనేది, ఇక్కడి గ్రామాలలోని పేద కుటుంబాలను చూస్తే తెలుస్తుంది. పెద్ద దిక్కులేక పిల్లలు చాడుకోక, భార్య వారిని కట్టడి చేయలేక అనేక మంది పిల్లలు చెడు మార్గాలు పట్టిన సందర్భాలు అనేకం. అలాగే దోగా వీసాలతో వెళ్లి మోసపోయి, అక్కడి జైళ్ళలో గడుపుతున్నవారి సంఖ్య కూడా తక్కువేమీ కాదని అంటున్నారు. గతంలో అన్నీ రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వీరి బాటుకులను బాగుచేస్తామని, వీరికి శిక్షణ ఇచ్చి మరీ గల్ఫ్ దేశాలకు పంపే ఏర్పాట్లు చేస్తామని హామీలు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా వీరిని పట్టించుకోవడం లేదు.

ఇక్కడ బతకాలేమని, గల్ఫ్ దేశాలకు వెళ్ళే వలస కూలీలు లేదా కార్మికులను తయారు చేయడంలో దేశం ఎలాంటి పెట్టుబడి పెట్టడం లేదు. కానీ ఎన్నో గొప్ప గొప్ప చదులు చాడుకొన్నామని, మరిన్ని పెద్ద చదువులకు వెళుతున్నామని అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్ళే వారికంటే వీరే దేశానికి ఎక్కువ లాభం చేకూరుస్తున్నారు. కానీ వీరిని పట్టించుకొనే దిక్కులేదు. ఆమెరికాల్వనో, ఇంగ్లాండ్ లోనో, ఆస్ట్రేలియాలోనో ఒక్కడు చనిపోతే, దేశంలోని మీడియా అంతా గవగగొలు పెడుతుంది. కానీ దాదాపు ప్రతి రోజు ఏదో ఒక గల్ఫ్ దేశంలో, ఏదో కారణంగా భారతీయ కార్మికుడు చనిపోవడమో, ప్రమాదానికి గురవడంవ జరుగుతుంది. తమ తప్పులేకున్నా, వేల మంది కార్మికులు జైల్లో ఉంటున్నారు. వీరి గురించి మాత్రం ఆ మేధావులకు, నాయకులకు పట్టింపు లేదు.

ఎన్నికలు వచ్చినపుడు మాత్రం అందరూ వీరి గురించి ఉపన్యాసాలు, హామీలు ఇస్తారు. గతం ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఏర్పాటుబీ చేసిన భఏమా సౌకర్యం కూడా ఇప్పుడు లేదట, కానీ వీరు పంపే విదేశీ మారకం మాత్రం కావాలి. ప్రపంచంలో ఉన్న భారతీయులు మన దేశానికి పంపే విధేశీ మారకంలో దాదాపు 60 శాతం గల్ఫ్ కార్మికుల చామటోడ్చిన సంపాదనే అంటే అతిశయోక్తి కాదు. కానీ వారి గురించి ఎవరికి పట్టదు. ఎందుకంటే %ఎఎ%ఆరిలో 90 శాతం బహుజన, బీసీ బిడ్డలే. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లలో గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన నేపథ్యంలో... గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం శాసన మండలిలో, వివిధ వేదికలలో వారి గొంతుకగా పోరాటం చేసిన జీవన్ రెడ్డి ఈ ఎన్నికల్లో 'గల్ఫ్ ఓటు బ్యాంకు' పై ఆశలు పెట్టుకున్నారు.

భారత దేశంలోని 543 లోక్ సభ నియోజకవర్గాలలో అధిక గల్ఫ్ వలసలు ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలలో నిజామాబాద్ కూడా ఒకటి. ఈ ప్రాంతం నుంచి గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్ళేవారిలో 99 శాతం పురుషులే. మహిళల వలస అత్యల్పం. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిజామాబాద్ అర్బన్ (బీజేపీ), ఆర్మూర్ (బీజేపీ), నిజామాబాద్ రూరల్ (కాంగ్రెస్), బోధన్ (కాంగ్రెస్), బాల్కొండ (బీఆర్ఎస్), కోరుట్ల (బీఆర్ఎస్), జగిత్యాల (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 ఫిబ్రవరి 8న ఎలక్షన్ కమీషన్ ప్రకటించిన గణాంకాల ప్రకారం నిజామాబాద్ పార్లమెంట్ లో 7,99,458 మంది పురుషులు, 8,90,411 మంది మహిళలు,1,088 ట్రాన్స్ జెండర్లు మొత్తం 16,89,957 మంది ఓటర్లు ఉన్నారు.

### గల్ఫ్ ఓటు బ్యాంకు

గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న ఒక వలస కార్మికుడు, ఇండియాలో ఉన్న తన కుటుంబ సభ్యులలో కనీసం ఇద్దరినీ ప్రభావితం చేస్తాడని అంచనా. గత పదేళ్లలో గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో నివసిస్తున్న ఒక కార్మికుడు, కనీసం తాను ఒక్కడైనా ప్రభావితం అవుతాడని మరో అంచనా. ఈ విశ్లేషణ ప్రకారం గల్ఫ్ దేశాలలో ఉన్న కార్మికుల కుటుంబ సభ్యులు, గల్ఫ్ రిటనీలు కలిసి నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో 3,75,255 ఓటు బ్యాంకు ఉన్నదని అంచనా. ఇది మొత్తం ఓట్లలో 22.21 శాతం. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా గల్ఫ్ ఓటు బ్యాంకు: నిజామాబాద్ అర్బన్ 46,286 (15.45%), నిజామాబాద్ రూరల్ 59,303 (23.33%), బోధన్ 42,243 (19.09%), ఆర్మూర్ 54,946 (26.07%), బాల్కొండ 58,237 (25.85%), కోరుట్ల 57,965 (23.75%). జగిత్యాల 56,275 (23.99%).

ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ తన అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను ప్రకటించింది. నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను బీఆర్ఎస్ తన అభ్యర్థిగా ప్రకటించింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల కవిత ఈసారి రంగంలో లేకపోవడం, ఢిల్లీ లిక్కర్ స్కాంలో తీహార్ జైలులో ఉండటం వలన బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం తగ్గింది. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిని మార్చి 27న ప్రకటించారు.

### నిజామాబాద్ పార్లమెంట్ 'గల్ఫ్ ఓటు బ్యాంకు' విశ్లేషణ

గమనిక: గల్ఫ్ ఓటు బ్యాంకు ప్రభావాన్ని కనీస స్థాయిలోనే చూపడం జరిగింది.

A: గల్ఫ్ దేశాలలో ఉన్న ఒక కార్మికుడు, కనీసంగా ఇండియాలో ఉన్న తన ఇద్దరు కుటుంబ సభ్యులను ప్రభావితం చేస్తాడని అంచనా.

B: గత పదేళ్లలో గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామంలో ఉన్న ఒక కార్మికుడు, కనీసం తాను ఒక్కడైనా ప్రభావితం అవుతాడని అంచనా.

| అసెంబ్లీ సెగ్మెంట్ | మొత్తం ఓటర్లు | పురుష ఓటర్లు | పురుషుల్లో గల్ఫ్ వలస (A) | గత 10 ఏళ్లలో గల్ఫ్ వాపసీలు (B) | గల్ఫ్ కుటుంబాల ఓటు బ్యాంకు (Ax2 + B) |
|---|---|---|---|---|---|
| నిజామాబాద్ (అర్బన్) | 2,99,647 | 1,44,645 | 17,357 (12%) | 11,572 (08%) | 46,286 (15.45%) |
| నిజామాబాద్ (రూరల్) | 2,54,136 | 1,18,607 | 23,721 (20%) | 11,861 (10%) | 59,303 (23.33%) |
| బోధన్ | 2,21,314 | 1,05,609 | 16,897 (16%) | 08,449 (08%) | 42,243 (19.09%) |
| ఆర్మూర్ | 2,10,734 | 98,116 | 21,586 (22%) | 11,774 (12%) | 54,946 (26.07%) |
| బాల్కొండ | 2,25,260 | 1,03,995 | 22,879 (22%) | 12,479 (12%) | 58,237 (25.85%) |
| కోరుట్ల | 2,44,089 | 1,15,932 | 23,186 (20%) | 11,593 (10%) | 57,965 (23.75%) |
| జగిత్యాల | 2,34,777 | 1,12,554 | 22,510 (20%) | 11,255 (10%) | 56,275 (23.99%) |
| మొత్తం | 16,89,957 | 7,99,458 | 1,48,136 | 78,983 | 3,75,255 (22.21%) |

ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్ – బీజేపీ ల మధ్యనే ఉంటుందనే అభిప్రాయం వ్యాపించింది. గల్ఫ్ దేశాలలో బీజేపీ అనుబంధ సంఘాలు చురుకుగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ ఎన్నారై విభాగం డీలా పడింది. భారత జాగృతి అన్ని కమిటీలను కల్వకుంట్ల కవిత రద్దు చేశారు. గత పదేళ్లుగా కొంత చురుకుగా, కొంత నిద్రావస్థలో ఉన్న ప్రవాసీ కాంగ్రెస్ శ్రేణులు ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

### టీఆర్ఎస్ కు దూరమైన 'గల్ఫ్'

2015 జూన్ లో బహ్రెయిన్ లో కార్మికులతో సహపంక్తి భోజనాలు చేసిన సందర్భంలో అప్పుడు నిజామాబాద్ ఎంపీగా ఉన్న కల్వకుంట్ల కవిత 'గల్ఫ్ నా ఎనిమిదో సెగ్మెంట్' అని ప్రేమగా చెప్పుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడంతో.. గల్ఫ్ కార్మికుల కుటుంబాలు తమ కోపాన్ని చూపించారు. ఫలితంగా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కవిత పరాజయం పాలయ్యారు. ఒయాసిస్సులా ఉన్న ఆమె రాజకీయ జీవితం ఎండమావి గా మారడానికి గల్ఫ్ ఓటు బ్యాంకు ఒక కారణం అయింది.

### 2019 పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ ను ముంచిన గల్ఫ్ తుఫాన్

2018 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారు. రాష్ట్రంలో రెండోసారి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. సరిగ్గా నాలుగు నెలల తర్వాత 2019 ఏప్రిల్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సిట్టింగ్ టీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఓడిపోయారు, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలిచారు.

నాలుగు నెలల్లోనే ఓటర్లు అనూహ్యమైన, విభిన్నమైన తీర్పు ఇవ్వడానికి గల ప్రధాన కారణాలలో గల్ఫ్ కార్మికుల సమస్య ఒక ప్రధాన కారణం అని తేలింది. టీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా గతంలో ఇచ్చిన ప్రధానమైన హామీలు గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వకపోవడం, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించకపోవడం, సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటించకపోవడం, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం గల్ఫ్ కార్మికుల కోపానికి కారణమైంది.

చాలా మంది గల్ఫ్ కార్మికుల పేర్లు రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్టుల నుంచి తొలగించడం, దూర దేశాల నుంచి వచ్చి ఓటెయ్యలేరు అనే కేసీఆర్ తిరస్కార భావన పట్ల గల్ఫ్ కార్మికులు అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. టీఆర్ఎస్ పై తమ కోపాన్ని తీర్చుకోవడానికి బీజేపీ సరైన ప్రత్యర్థి అని వారు భావించి తమ కుటుంబ సభ్యుల ద్వారా బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయాలని స్మార్ట్ ఫోన్ ల ద్వారా ప్రచారం చేశారు. కొందరికి కాంగ్రెస్ పై అభిమానం ఉన్నా అప్పుడు గెలిచే పరిస్థితి లేనందున బీజేపీ వైపే మొగ్గు చూపారు.

ఈ సారి మాత్రం కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ వోట్లను నమ్ముకోండి. గతంలో గెలిచిన బి ఆర్ ఎస్, బిజేపి అభ్యర్థులు ఎవరు కూడా తమకు న్యాయం చేయలేదని వీరు నమ్ముతున్నారు. బిజేపి, బి ఆర్ ఎస్ అభ్యర్థులు ఇద్దరు బీసీలే. అయినా వారిని కాదని కాంగ్రెస్ కు ఎందుకు వోటు వేయాలనే చర్చ గల్ఫ్ కారికుల కుటుంభలలో జరుగున్నట్లు తెలుస్తుంది. ఎవరు గెలిచినా, తమ బతుకుల్లో వెలుగు రావడమే ప్రధానంగా చూస్తున్నారు.

---




**కథల రచయితలకు ఆహ్వానం**

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి. mantalukathalu@gmail.com

## అంధవిశ్వాసం



స్కూల్ నుంచి వచ్చి ఏమీ మాట్లాడకుండా కూచున్న యూకేజీ లో ఉన్న కొడుకు అశోక్ ని చూసి విమల ఏమైందిరా!అని పలకరించబోతే అశోక్ కోపంగా, అసహాయంగా తల్లి దిక్కు చూశాడు.మళ్లీ అదే ప్రశ్న అడిగితే ఏడుస్తూ చెప్పిండు. నువు మా టీచర్లకు చెప్పినవు కదా నేను ఎడమ చేతితో రాస్తే మానిపించమని. టీచర్లు నన్ను కొడుతున్నారు.నాకు కుడిచేత్తో రాయడం సరిగా రావడం లేదు అని. అప్పుడు నేను మెల్లగ రాయడం అదే అలవాటు అవుతుంది కుడిచేత్తో అనుకున్న కని పిల్లవాడికి మానసికంగా, శారీరికంగా ఏమన్న ఇబ్బంది ఉంది అన్నది ఏ మాత్రం ఆలోచించలేదు.టీచర్ కి మాత్రం చెప్పగలిగిన ఎక్కువ కొట్టద్దని.

కానీ, ఆ చిన్న మనసు ఎంత గాయపడి ఉంటుంది అన్నది తర్వాతి కాలంలో నాకు అర్థమయ్యేటప్పటికి వాడి చదువు అయిపోయింది.రాత అర్థమైతులేదని టీచర్లు పరీక్ష పేపర్ల విషయంలో విసుక్కోవడం లాంటివి చెప్పినపుడు చాలా బాధ అన్పించింది. ఇంటర్ లో ఒక అబ్బాయి తన చేయి పట్టి కొద్ది రోజులు రాయడం అలవాటు చేశాడని వాడు చెప్పినపుడు చాలా బాధ అనిపించింది. పదిలో, ఇంటర్లో తొంభై పైననే తెచ్చుకున్నాడు మార్కులు చాలా కష్టపడి.డిగ్రీ ప్రవేశ పరీక్షలో స్టేట్ ఫస్ట్ వచ్చాడు.కని తలిదండ్రులుగా మాకున్న ఫాల్స్ ప్రిస్టేజ్ తో ఇంజినీరింగ్ లో జాయిన్ చేశాము.ఐనా తొంభైశాతం మార్కులు తెచ్చుకున్నాడు.తను కష్టపడి చదువుకోవడమే కాకుండా తన చుట్టూ ఉన్న ఎందరికో చదువు,ఆర్థికంగా కూడా సహాయం చేసేది.తల్లిగా నాకూ టెక్నాలజీ చక్కగ అర్థం చేపిచ్చాడు.డిగ్రీ తోనే ఆగిపోయిన నా చదువును కొనసాగించేలా ప్రోత్సాహం ఇచ్చిండు.నా మూఢ నమ్మకం వాడి రాతను వెనక పడేసినా నా భవిష్యత్ వాడు దిద్దడం నావైపు నుంచి సిగ్గుగా,వాడి నుంచి గర్వంగా అనిపిస్తుంది.

మావాడి అవస్థని నేను గమనించి బాధ పడిన కాబట్టి అప్పటినుంచి ఎవరి ఇళ్ళల్లో పిల్లలని ఎడమ చేయివాటం తలిదండ్రులు మానిపించాలన్నది గమనించినా వద్దని మా వాడి ఉదాహరణనే చెప్పేదాన్ని. కని ఎవరూ పెద్దగా నా మాటను చెవిన పెట్టలేదు.ఎందుకంటే ఈ మధ్యన ఇంకా ఎక్కువ ఐనా ఆచారాల ప్రభావమే.అయితే ఆదర్శవాదులు లేరని కాదు.కానీ వారి ప్రభావాన్ని మించిన నమ్మకాలనే జనాలు గుడ్డిగా నమ్ముతున్నారు.

విశ్వాసాలు పిల్లల ప్రగతికి అడ్డం పడ్డం అన్నది మా ఇంట్లోనే, నేనే చేతులారా చేసిన దానికి మా బాబు జీవితమే సాక్ష్యం అన్నది ఒక చేదు నిజం.గుళ్ళు గోపురాలు పిల్లలకి ఇష్టం లేకున్నా తీసుకుపోవడం,బలవంతంగా ఇంటికి వచ్చిన అతిథులు కాళ్ళు మొక్కించడం లాంటివి కూడ కొందరిళ్ళలో మనకి కనిపించే నిత్యకృత్యాలు.ఇవన్నీ కూడ పిల్లల మనసులో భయాల్ని, అభద్రతను కలిగిస్తాయి. ఎవరి ఇంట్లో వాళ్ళు స్వేచ్ఛగా ఉండే వాతావరణం లేకుంటే ఆ పిల్లల భావి చాలా చిందరవందరగ ఉంటుంది అన్నది నిజం.

తలిదండ్రులు తమ తమ అంధ విశ్వాసాల ద్వారా పిల్లల జీవితాన్ని చేజేతులా ముళ్ళబాట మయం చేయకండి.

"ఎడమ చేత్తో డబ్బులు ఇయ్యద్దు," "ఎడమ చేతితో పెట్టిన వస్తువు ఎంత వెతికినా దొరకదు" ఇట్లాంటి నమ్మకాలు పిల్లలకి చెప్పకపోవడం తలిదండ్రులు తప్పక చేయాల్సిన పనులు.

**డా.భోజన్నగారి అనసూయ.**
**నిజామాబాద్ 99898 22494.**

# ఉద్యోగాలు ఇపిస్తామంటూ ఘరానా మోసం

**తెలుగు రాష్ట్రాల్లో రూ. 4 కోట్ల 50 లక్షల వసూలు**

**ఏ.సి.పి. దేవేందర్ రెడ్డి**





**హన్మకొండ మార్చ్ 29 (ప్రజామంటలు):** తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాల పేరుతో మోసం చేస్తూ తప్పించుకొని తిరుగుతున్న 09 సభ్యులు గల ముఠా చేస్తున్న నిర్వాకం బయటపడింది. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కరిని అరెస్ట్ చేసినట్లు, మిగతా 8మంది పరారీలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ మరియూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. వరంగల్ పిన్నవారి వీధికి చెందిన కొత్త వీరేశం ను అదుపు లోకి తీసుకొని ప్రశ్నించగా పోలీస్ శాఖలో అదనపు ఎస్పీగా పనిచేసి చనిపోయిన భాస్కర్ రావు భార్య శ్రీదేవి కుమారునికి ఏపీపీఎస్సీ లో గ్రూప్ -1 ఉద్యోగం ఇప్పిస్తామంటూ నమ్మించి 2 కోట్ల 50 లక్షలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదే విధంగా మరి కొంతమంది దగ్గర ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు ప్రాథమికంగా సమాచారం ఉన్నట్లు, మొత్తం సభ్యుల ముఠాను త్వరలో పట్టుకోనున్నట్లు తెలిపారు. నిందితుడు వీరేశం ఇంట్లో తనిఖీలు చేయగా 25 లక్షల విలువచేసే నగదు, బంగారంతో పాటు ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ఎండిపోతున్న పంటలను సందర్శించిన రైతు రక్షణసమితి నాయకులు



**ఎల్కతుర్తి మార్చ్ 29 (ప్రజామంటలు):** భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నా యని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు జిల్లా అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు శుక్రవారం ఎల్కతుర్తి మండల్ గోపాలపురం చింతలపల్లి గ్రామాలలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించారు. కెనాలు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లు బావులు తవ్విస్తున్న నీరు రావడం లేదు. అందువల్ల రైతులకు పంట నష్టం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. లేకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరికెల కిషన్ రావు, హింగే భాస్కర్, వంకే రాజు, హింగే రవీందర్, రావుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించిన జెడ్పి చైర్ పర్సన్ దంపతులు



**జగిత్యాల మార్చ్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ శివారులోనీ నవదుర్గ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడి బియ్యం సమర్పించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. కవితక్క పై అమ్మవారి నిండు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ జిల్లా ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి

**జగిత్యాల మార్చ్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదగాపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన జగిత్యాల భార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు డబ్బు లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీపాల్ రెడ్డి, నరేందర్, మల్లికార్జున్, గంగాధర్, వినోద్ రావు, మెట్ట మహేందర్, తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వ స్థలములో ప్రహరీ నిర్మాణం

**ఆందోళనకు దిగిన గ్రామస్తులు - విశ్వనాధ కాలనీలో ఉద్రిక్తత**

**భీమదేవరపల్లి మార్చ్ 29 (ప్రజామంటలు):** మండలంలోని విశ్వనాధ కాలనీ గ్రామములో వల్లేపు తిరుపతి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. సదరు స్థలం గ్రామ పంచాయతీకి కేటాయించగా తప్పుడు ఆధారాలతో నిర్మాణం చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ స్థలాన్ని గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించిన భూమికి గత ఎమ్మెల్యే సతీష్ కుమార్ భూమి పూజను కూడా చేసారు. కాగా శుక్రవారం గ్రామస్తులు పనులను ఆపడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఘటన స్థలానికి ఏఎస్ఐ సంపత్ చేరుకొని, రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించేంతవరకు పనులను ఆపాలని వారికి సూచించారు.

**అడ్డుకున్న వారిపై దాడికి యత్నం:**

ప్రభుత్వ భూమిలో ప్రహరీ గోడ నిర్మాణాన్ని గ్రామస్తులంతా ఏకమై అడ్డుకున్నారు. వారిపై అదే గ్రామానికి చెందిన వల్లెపు తిరుపతి, శ్రీకాంత్, మహేందర్, మొగిలి దాడి యత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త రమేష్ మాట్లాడుతూ%ా%. ప్రభుత్వ భూమి సర్వే నంబర్, వల్లెపు తిరుపతి సర్వే నంబర్లు వేరువేరని రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించిన తర్వాత నిర్మాణం చేపట్టాలని మేము శాంతియుతంగా అడిగితే మాపై దాడికి యత్నించారని వాపోయారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**జువ్వాడి కృష్ణారావు**



**మల్లాపూర్ మార్చి 29 (ప్రజామంటలు):** క్రీడల్లో గెలుపోటములు సహజమని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండల కేంద్రమైన మల్లాపూర్ లో మల్లాపూర్ ప్రీమియం లీగ్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... క్రీడల్లో కానీ రాజకీయాల్లో కానీ గెలుపోటములు సహజమని వీటిని సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని అన్నారు ఎన్నికల్లో ఓడిపోయిన ప్రజాక్షేత్రంలో తాము ప్రజాసేవ కోసం ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరిపెల్లి మల్లయ్య, గజ్జి గంగారెడ్డి, గాజుల రాజారెడ్డి, శేఖర్ రెడ్డి, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి హనుమంతరావు మృతి : పలువురు నివాళులు



**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంత రావు శుక్రవారం మధ్యాహ్నం జగిత్యాలలో మరణించారు. అంత్యక్రియలు శుక్రవారం రాత్రి 8గం మోతే రోడ్డు స్మశాన వాటికలో (శంకర్ ఘాట్,బి అర్ ఎస్ పార్టీ కార్యాలయం, మోతే రోడ్డు) నిర్వహిస్తారు. హనుమంత రావు భౌతికకాయాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. డాక్టర్ సంజయ్ కుమార్ కు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.









ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి



రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలను ఓం సాయిరాం మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేసిన షేర్ మోహన్

## చనిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి



**మహాదేవపూర్ మార్చ్ 29 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సలేంద్రపు పోచయ్య ఆరోగ్యంతో చనిపోవడంతో వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 2000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ గారు, జాడి గట్టయ్య, గడ్డం దుర్గయ్య, జోడు మల్లయ్య, గడ్డం స్వామి, రేగుల భాస్కర్, జోడు మహేష్, అట్టెం రాజేందర్, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ కాంగ్రెస్ నుండి ఎం.పి. గా పోటీ చేస్తున్న టి. జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన గల్ఫ్ రిటర్న్డు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ పురవీధుల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, వెంకటేశ్వర స్వామి, రామలింగేశ్వర స్వామి వార్ల రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్యన కన్నుల పండుగగా జరిగింది. గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ధర్మపురి పట్టణ పురవీధులు.



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

## ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు



**గొల్లపల్లి మార్చ్ 29 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, తరచుగా రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా చిల్వకోడూరు, శ్రీరాములపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, వేణు పాల్గొన్నారు.



హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ నీ మర్యాద పూర్వకంగా కలిసిన గాయని మధుప్రియ, ఈమె త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది.



## భగవంతుని ముందు అందరు సమానమే..

**జగిత్యాల మార్చి 29(ప్రజా మంటలు) :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున నిర్వహించిన స్వామి వార్ల రథోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, భగవంతుని ముందు అందరూ సమానమే అని, ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నంది విగ్రహం నుండి దేవాలయం వరకు వాహనాలను అనుమతించడం జరగలేదని, వచ్చే భక్తులకు అన్నదాన విషయంలో నాణ్యమైన సన్న బియ్యన్ని వాడటం జరిగిందని, ధర్మపురి నుండి హైదరాబాద్ కి వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

## కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ గా మనీషా



**సికింద్రాబాద్ మార్చి 29 (ప్రజా మంటలు) :** ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ తెలంగాణ మహిళా విభాగం స్టేట్ ప్రెసిడెంట్ గా హైదరాబాద్ కు చెందిన మనీషా విష్ణు నియమితులయ్యారు. ఈమేరకు ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ అద్యక్షులు విఖ్యాత్ షెనాయ్, జనరల్ సెక్రటరీ దేవేంద్ర తివారీ లు శుక్రవారం ఉత్వర్వులు జారీ చేశారు. తనపై విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర కన్స్యుమర్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చిన జాతీయ అద్యక్షులు, జనరల్ సెక్రటరీలకు మనీషా ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



జగిత్యాల మండలం చలిగల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి మూర్తులను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.

# ప్రజాజీవితంతో పెనవేసుకున్న ఎన్టీఆర్

**పేదల కోసం నిరంతరం తపించే తత్వం**

**పేదల కోసం కిలో రెండు రూపాయల బియ్యం**

**విపక్షాలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్**

**వెన్నుపోటు రాజకీయాలతో శాశ్వతంగా కనుమరుగు**

**విజయవాడ, మార్చి 29 (ప్రజా మంటలు):** ఎన్టీఆర్ సినిమా తెరమీద కథానాయకుడు మాత్రమే కాదు. కొత్తతరం రాజకీయాలకి బాటచూపి ప్రజానాయకుడిగా విజయం సాధించాడు. ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చాక, తెలుగు వైభవం కోసం ఎంతగానో కృషి చేశాడు. నిర్ణయాలు తీసుకున్న తరవాత ఎంతటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గని పోరాట పటిమ ప్రదర్శించారు. తెరమీదే కాదు. నిజజీవితంలోనూ తన నాయకత్వ లక్షణాలు నిరూపించాడు. ప్రజాజీవితంలోకి చొచ్చుకుపోయాక ప్రజలతో అన్ని అని పిలుపించు కున్న మహనీయుడు ఎన్టీఆర్. పేదవాడి కష్టాలేమిటో తెలిసిన ప్రజానాయకుడిగా కీలక నిర్ణయాలు తీసుకు నేవాడు. పేదవాడికి అక్షరాలా ఉపయోగపడే పథకాలకి శ్రీకారం చుట్టాడు. రెండు రూపాయలకి కిలో బియ్యం ఆనాడు పేదల ఇంట్లో అన్నం పెట్టేదిగా నిలిచిపోయింది. పేదవాడి అవసరం తెలిసి తీసుకున్న నిర్ణయం కావడంతో ఆ పథకం జనం లోకి వెళ్లింది. వాళ్ల హృదయాలు కొల్లగొట్టింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని కొనసాగిస్తూనే రావడం ఎన్టీఆర్ పట్టుదలకీ ప్రజాసంక్షేమ దృష్టికీ నిదర్శనం. పేదలకి పూరి గుడిసెలో తాత్కాలిక నివాసాలో ఏర్పరచుకునేందుకు ప్రభుత్వం అంతో ఇంతో సాయం చేయడం ఆనవాయితీ. అయితే పేదవాడికి పక్కా ఇల్లు కట్టించాలన్న ఆలోచన ఎన్టీఆర్‌ది! ప్రతి మనిషికీ కూడూ గూడూ గుడ్డా అనే కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత పాలకుడికి ఉందన్న ఆదర్శాన్ని ఎన్టీఆర్ నమ్మాడు. అందుకే జనతావస్త్రాల్ని అందుబాటులోకి తెచ్చాడు. తెలుగు సంస్కృతికి ప్రతీకలుగా నిలిచే చీరలూ దోవతుల్ని సామాన్యుడికి చేరువ చేశాడు. మహిళలకి ఆస్తి హక్కు ఉండాలని చట్టం తెచ్చి వారికి అండగా నిలిచారు. తెలుగుగంగ ప్రాజెక్టులో రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చేందుకు పట్టుబట్టినా.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించినా ఆ ఘనత ఎన్టీఆర్‌దే. 1984 లో నాదెండ్ల భాస్కరరావు కొందరు ఎమ్మెల్యేల మద్దతుతో తానే ముఖ్యమంత్రిగా ప్రకటించుకున్నాడు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి ఈ చర్యకి అప్పటి గవర్నరు రాంలాల్ సహకరించాడు. అయితే ఈ హఠాత్పరిణామానికి రామారావు కుంగిపోలేదు. తిరిగి జనం లోకి వెళ్లాడు. జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో ఉద్యమం సాగించాడు. ఒక్క కాంగ్రెస్ చేసిన ఈ కుట్రని వ్యతిరేకించడంలో అన్ని పక్షాలూ ఎన్టీఆర్‌కి మద్దతు నిచ్చాయి. సెప్టెంబర్ 16 నాటికి ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా పదవిని అధిష్ఠించాడు. ఆనాటి గవర్నర్‌గా వచ్చిన శంకర్ దయాళ్ శర్మ మళ్లీ ఎన్టీఆర్‌తో సిఎంగా ప్రమాణం చేయించాడు. నాదెండ్ల కుట్ర తరవాత శాసనసభలో తనకు తగ్గిన ఆధిక్యతను తిరిగి పొందాలనుకున్నాడు ఎన్టీఆర్. మార్చి 1985లో ప్రజలతీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలకు వెళ్ళాడు. గతంలో కంటే ఎక్కువగా ఏకంగా 202 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చాడు. తొమ్మిదినెలల్లో పార్టీపెట్టి 199 సీట్లు సాధించడం ఒక ఘనత అయితే కూలిపోయిందనుకున్న ప్రభుత్వాన్ని అంతకంటే ఘనతరంగా తిరిగి పీఠం ఎక్కించడం మరో ఘనత. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ 1989లో మాత్రమే ఓడిపోయింది. 1983, 1985, 1994లలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. గెలిచిన 3 సార్లూ 200కిపైగా స్థానాలు దక్కించుకుంది. 1984, 1991 లోక్‌సభ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలనూ గెలుచుకుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా 1977 లో అఖండ విజయం సాధించిన జనతా పార్టీ 1980 మధ్యంతర ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న జనతాపార్టీ కుప్పకూలిపోవడం కాంగ్రెస్ వ్యతిరేక ప్రతిపక్షాలకి పెద్ద దెబ్బ. ఆ సమయంలో జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఏకం కావడానికి ఓ వేదిక అవసరమయింది. వారందరినీ ఒక తాటిమీద నడిపించే నాయకత్వాన్ని ఎన్టీఆర్ భుజాలమీద వేసుకున్నాడు. 1987 లో నేషనల్ ఫ్రంట్ స్థాపించి విపక్షాలను ఏకతాటిపైకి నడిపించాడు. 1984 ఇందిరహత్య తరవాత పార్లమెంట్ ఎలక్షన్లలో దేశమంతగా ఇందిరా సానుభూతి పవనాలు వీచినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం టీడీపీ హవాయే నడిచింది. పార్లమెంట్‌లో ఓ ప్రాంతీయ పార్టీకి ప్రధాన ప్రతిపక్షం హోదా దక్కడం కూడా గొప్ప విషయమే! 1995, ఆగస్ట్‌లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసి, వెన్నుపోటు ద్వారా వైస్రాయ్ గ్రంధాన్ని నడిపి చంద్రబాబు అధికారం హస్తగతం చేసుకున్నరు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారు. ఈ క్రమంలో తీవ్రంగా కుంగిపోయిన ఎన్టీఆర్ మరణం విషాదంగా మిగిలింది. తర్వాత టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబే దిక్కయ్యారు. 1999లో జరిగిన ఎన్నికల్లో వాజ్‌పేయ్ ఛరిష్మాలో.. చంద్రబాబు బాబు సారథ్యంలోని టీడీపీ గెలిచింది. కానీ 2004లో ఓడిపోయింది.. వైఎస్ సిఎం అయ్యారు. అలాగే 2009లోనూ వైఎస్ గెలిచారు. అప్పట్నుంచి టీడీపీకి ఒడిదుడుకులు మొదలయ్యాయి. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఏపీలో టీడీపీ బిజెపితో జతకట్టి..మోడీ హవాలో అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు సీఎం అయ్యారు. 2019లో వైఎస్ఆర్‌సీపీ చేతిలో టీడీపీ ఓడిపోవాల్సి వచ్చింది. తెలంగాణలో దాదాపుగా పార్టీ కనుమరుగయ్యింది. పార్టీ గురించి చర్చించుకునే క్రమంలో టిడిపి ఉత్థానపతనాలను కూడా మననం చేసుకోవాలి. చంద్రబాబు తరవాత ఇప్పుడు లోకేశ్ పార్టీలో చక్రం తిప్పుతున్నారే తప్ప ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు ఎక్కడా చోటులేదు. పురంధేశ్వరి బిజెపిలో ఉన్నారు.

## రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమే

**ఎన్టీఆర్ సేవచేసి నిరూపించారన్న బాబు**

**పార్టీ ఆవిర్భావం సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు**



**అమరావతి, మార్చి 29 (ప్రజా మంటలు):** రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమేనని ఎన్‌టిఆర్ నిరూపించారని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. డు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కార్యకర్తలు, నేతలకు ఎక్స్(ట్విటర్) వేదికగా చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు.. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారని కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్, జ్యోతిబా ఫులే వంటి మహనీయుల స్ఫూర్తితో 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టిడిపి కృషి చేస్తోందని అన్నారు. ఇక ముందూ ఇదే అంకితభావంతో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని పేర్కొన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కదిరిలో నిర్వహించిన టిడిపి ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు పాల్గన్నారు. ఉండవల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన కుమార్తె, చంద్రబాబు భార్య భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



**తిరుమల, మార్చి 29 (ప్రజామంటలు):** తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎపి హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, తిరుపతి జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, తిరుపతి మాజీ ఎంపి గురుమూర్తి, తెలంగాణ ఎమ్మెల్యే వినోద్ కుమార్, తెలంగాణ బిసి కమిషనర్ చైర్మన్ కృష్ణమోహన్ రావు వెళ్లి తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు. వీరితోపాటు ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు హీరో రాజేంద్ర ప్రసాద్, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, తిరుపతి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ ఉన్నారు. దర్శనానంతరం వీరిని ఆలయ అర్చకులు రంగనాయకుల మండపంలో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**ఎన్టీఆర్ చిత్రపటానికి కనకమేడల నివాళి**

**న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రజా మంటలు):** టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ , కార్యాలయం సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ..టీడీపీ స్థాపించి 43 ఏళ్లు అయ్యిందన్నారు. తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, నటరత్న ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రజలందరికీ కనకమేడల శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన ఆరు నెలలు తిరగకుండానే అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయమని పిలుపునిచ్చారని కనకమేడల పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఎన్టీఆర్ ఇచ్చిన విషయాన్ని కనకమేడల గుర్తు చేశారు. రైతులకు 50 రూపాయలకు ఎన్టీఆర్ కరెంట్ అందించారని తెలిపారు. అనేక ఏళ్ల పాటు టీడీపీ అధికారంలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవలు అందించారన్నారు.



కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటులో ఎన్టీఆర్‌ది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఏపీలో కొన్ని దుష్ట శక్తులతో పార్టీ బలహీన పడిందని.. కానీ ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధిస్తామన్నారు. టీడీపీ కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తుందని కనకమేడల తెలిపారు.




# సినిమా





## మీ సినిమా హిట్ కొట్టడం ఖాయం

**పార్టీ ఇవ్వాల్సిందేనన్న రష్మిక మందన్నా**



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ట్రైలర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ట్రైలర్‌పై రష్మిక ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 'ఫ్యామిలీ స్టార్' చాలా బాగుంది. నాకు చాలా ఇష్టమైన విజయ్ దేవరకొండ, పరశురామ్.. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఏప్రిల్ 5 కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మీరు తప్పకుండా హిట్ కొడతారు. హిట్ కొట్టిన తర్వాత నాకు పార్టీ కావాలని అంటూ రష్మిక పోస్ట్ పెట్టింది. కాగా దీనిపై విజయ్ రిప్లయ్ ఇస్తూ క్యూటెస్ట్ అంటూ పెట్టాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


## మరో సినిమాకు సైన్ చేసిన విశ్వక్‌సేన్

టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. శుక్రవారం విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ టైటిల్‌ను ఫైనల్ చేశారు.తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11వ సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి లో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో 12 చిత్రంలో నటిస్తున్నాడు.

## వరుస సినిమాలతో బిజీగా సూర్య

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ప్రస్తుతం శివ దర్శకత్వంలో కంగువ సినిమా చేస్తుండగా.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు ఆకాశం నీ హద్దురా ఫేమ్ సుధా కొంగరతో సూర్య43కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది. కాగా ఈ రెండు ప్రాజెక్టులు లైన్‌లో ఉండగానే తమిళ సూపర్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తో సూర్య 44 సినిమా చేసేందుకు ఓకే చెప్పాడు సూర్య. తాజాగా ఈ ఇంట్రెస్టింగ్ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అశోక్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు తక్కువ సమయంలోనే ఒకే అయింది. ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను కార్తీక్ సుబ్బరాజు్గ÷నైల్ చేస్తారని చెప్పారు. అంతేకాదు తాజా టాక్ ప్రకారం సూర్య 44 మల్టీస్టారర్‌గా వచ్చే అవకాశాలున్నాయి. సినిమా స్లాట్‌ను కార్తీక్ సుబ్బరాజు ఇప్పటికే సిద్ధం చేశాడట. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య 44 ఏ జోనర్‌లో రాబోతుందనే దానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. సూర్య44 సినిమాను సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్టు సమాచారం. మరోవైపు ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను పరిచయం చేయబోతున్నట్టు గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.

## ప్రతినిధి-2 గా వస్తోన్న నారా రోహిత్





దాదాపు ఆర పుష్కరం తర్వాత నారా రోహిత్ నటిస్తున్న చిత్రం ప్రతినిధి 2 . 2014లో విడుదలై ఓ కల్ట్ చిత్రంగా పేరు దక్కించుకున్న ప్రతినిధి సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతోండగా ప్రముఖ జర్నలిస్టు మూర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. అప్పటి ప్రతినిధి సినిమా స్టైల్‌లోనే ఈ సినిమా కూడా ఆద్యంతం ఔట్ అండ్ ఔట్ పొలిటికల్ థ్రిల్లర్ కథాంశంతోనే సమకాలీన రాజకీయాలపై సైటైర్లు వేస్తూ సాగనుంది.

సినిమాలో దాదాపు అంతా సచిన్ ఖేడేకర్, జిష్ణు సేన్‌గుప్తా, రఘుబాబు, పృథ్వీ, అజయ్ ఘోష్, శ్రీకాంత్ అయ్యంగార్ వంటి పేరున్న నటులు నటిస్తుండడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెంచేస్తున్నాయి. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. ముఖ్యంగా.. సినిమాలోని జనం కోసం బతికితే చచ్చాక కూడా బతికే ఉంటాం, ఓటు వేయండి.. లేదంటే ఈ దేశం వదిలి వెళ్ళిపోండి.. అది.. కుదరకపోతే చచ్చిపోండి.! వంటి డైలాగ్స్ ఆలోచింపజేసే విధంగా ఉండగా సోషల్ మీడియాలో పెద్ద రచ్చే చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అప్పటి ప్రతినిధి సినిమాకు ఏ మాత్రం తగ్గకుండా ప్రతినిధి 2 ఉంటుందని ఈ టీజర్ చూస్తేనే తెలిసిపోతుంది. టీజర్ విడుదల చేసిన కాసేపట్లోనే యూట్యూబ్‌లో,సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. సరిగ్గా ఏపీ ఎన్నికల సమయానికి దింపారని ఈ సమయంలో ఇలాంటి చిత్రం చాలా అవసరమంటూ చాలా మంది కితాబులిస్తున్నారు. సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది. మీరు ఇంతవరకు టీజర్ చూడలేదా ఇప్పుడే చూసేయండి మరి.. ఇంకా ఆలస్యమెందుకు.-----

## నటులు ఎక్కడైనా నటులే కదా

**ఇందులో నార్త, సౌత్ భేదాలెందుకన్న ప్రియమణి**



సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ అనే చర్చ సినీ పరిశ్రమలో ఎప్పుడూ ఉంటుంది. ఇప్పటికే పలువురు తారలు ఈవిషయంపై స్పందించారు. తాజాగా నటి ప్రియమణి ఈ అంశంపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాది నటీనటులు అన్ని భాషల్లోనూ సత్తా చాటుతున్నారు. సౌత్ ఇండియాకు సంబంధించిన పాత్ర కాబట్టి మీకు అవకాశమిస్తు న్నామని కొందరు బాలీవుడ్ దర్శకులు అంటుంటారు. త్వరలోనే ఈ ధోరణిలోనూ మార్పు రావాలని కోరుకుంటున్నా. మేము ఇక్కడి వాళ్లమే అయినా.. హిందీ భాషను అనర్గళంగా మాట్లాడగలం. అంతేకాదు అందంగా కూడా ఉంటాం. కాకపోతే మా రంగు నార్త్ వాళ్లంత ఫెయిర్‌గా ఉండదంతే. కానీ అది పెద్ద విషయమేమీ కాదు. సౌత్ నుంచి వచ్చే నటీనటులకు అన్ని భాషలపైనా అవగాహన ఉంటుంది. డైలాగులు చెప్పేటప్పుడు గ్లామర్ తప్పులు ఉన్నా.. భావోద్వేగాలను సరిగ్గా పండిస్తాం. అయినా.. నార్త్, సౌత్ అని వ్యత్యాసం చూడకూడదు. అందరూ భారతీయ నటీనటులే' అని అన్నారు. ఇక ప్రియమణి ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ అయ్యారు. గతేడాది రెండు సూపర్ హిట్లు అందుకున్న ఆమె ప్రస్తుతం 'మైదాన్' కోసం ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. భారత దిగ్గజ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం జీవితం ఆధారంగా అమిత్‌శర్మ దీనిని తెరకెక్కించారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## టిల్లు స్క్వేర్..తరహాలో డిజె టిల్లు

**లిప్‌లాక్‌లతో కట్టిపడేసిన అనుపమ**



సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వర్ జంటగా నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ టిల్లు స్క్వేర్. 'డీజే టిల్లు' చిత్రంతో ఒక్కసారిగా సినీప్రియుల్లో భారీ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఆ సినిమాలో టిల్లుగా అతడు చేసిన అల్లరి అందర్నీ కడుపుబ్బా నవ్వించింది. దీంతో ఇప్పుడా పాత్రతో మరోమారు థియేటర్లలో నవ్వులు పూయించేందుకు 'టిల్లు స్క్వేర్' వచ్చేశాడు. ఈసారి ఇందులో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. టీజర్, ట్రైలర్లలో చూపించిన కంటెంట్ 'డీజే టిల్లు' తరహాలోనే వినోదాత్మకంగా ఉండటం.. విడుదలకు ముందే పాటలు కూడా మంచి ఆదరణ దక్కించుకోవడంతో అందరి దృష్టి ఈ సీక్వెల్‌పైనా పడింది. రాధిక (నేహాశెట్టి)తో పాత పంచాయితీ ముగిశాక టిల్లు (సిద్ధు జొన్నలగడ్డ) సొంతంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రారంభిస్తాడు. పాత గొడవలన్నీ మర్చిపోయి మళ్లీ తనదైన శైలిలో సరదాగా జీవితాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తుంటాడు. సరిగ్గా అప్పుడే అతని జీవితంలోకి లిల్లీ (అనుపమ పరమేశ్వరన్) అనే మరో అందమైన అమ్మాయి ప్రవేశిస్తుంది. వాళ్లిద్దరూ అనుకోకుండా ఓ పబ్‌లో కలుసుకుంటారు. ముందు టిల్లు ఆమెతో మాట కలుపుతాడు. అతడి మాటలు.. వ్యవహారశైలి నచ్చి ఆమె తనతో పెదవి కలుపుతుంది. అంతే.. అదే రాత్రి ఇద్దరూ ఒక్కటవుతారు. కట్ చేస్తే తెల్లారేసరికి గదిలో ఒక లెటర్ పెట్టి లిల్లీ అక్కడ్నుంచి వెళ్లిపోతుంది. కానీ, ఆ ఒక్క పూటలోనే ఆమెను మనసంతా నింపేసుకున్న టిల్లు ఆ ఆలోచనలతో పిచ్చివాడైపోతాడు. ఆమెను వెతికి పట్టుకోవడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తాడు. ఈ క్రమంలో నెల తర్వాత లిల్లీ ఓ ఆస్పత్రిలో టిల్లుకు ఎదురుపడుతుంది. తను గర్భవతినని చెప్పడంతో టిల్లు షాకవుతాడు. ఆ తర్వాత తనని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంటికి తీసుకొస్తాడు. ఈలోపు మళ్లీ టిల్లు పుట్టినరోజు వస్తుంది. ఆరోజు లిల్లీ అతన్ని తన అపార్ట్‌మెంట్‌కు రావాలని కోరడంతో తను అక్కడికి వెళ్తాడు. తీరా చూస్తే అది రాధిక (నేహా శెట్టి) ఫ్లాట్. మరి అక్కడికి వెళ్లాక టిల్లుకు ఎదురైన సమస్య ఏంటి? రాధిక, లిల్లీకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దుబాయ్ నుంచి వస్తున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ మహబూబ్ (మురళీశర్మ)కు ఈ కథకు ఉన్న లింకేంటి? అతన్ని చంపాల్సిన మిషన్‌లోకి టిల్లు ఎందుకొచ్చాడు? అన్నది మిగతా కథ. సీక్వెల్ కథ కూడా తొలి భాగం తరహాలోనే సింపుల్ లైన్‌లో సాగిపోతుంది. కాకపోతే మరోసారి టిల్లు పాత్రే ఆ సాధారణమైన కథను అసాధారణమైన నటనతో అద్భుతంగా నిలబెట్టేసింది.లిల్లీ పాత్ర పరిచయ సన్నివేశాలు.. టిల్లు ఠక్కున ఆమె మాయలో పడిపోవడం.. ఒక్క రాత్రిలోనే ఇద్దరూ ఒక్కటవ్వడం.. ఇలా అంతా రాధిక ఎపిసోడ్ మరోసారి లిల్లీ వెర్షన్‌లో పునరావృతమవుతున్నట్లు అనిపిస్తుంది. ఇక టిల్లు తన బర్త్‌డే పార్టీని వదిలేసి లిల్లీని వెతుక్కుంటూ పాత రాధిక అపార్ట్‌మెంట్‌కే వెళ్లడం.. ఆరోజు చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ మళ్లీ అదే సమస్యలోకి దిగడం ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత నుంచే ఈ కథలో కొత్త కోణం బయటకొస్తుంది. నిజానికి ఈ మధ్యలో సాగే తతంగమంతా కొందరికి పాత కథను మళ్లీ చూస్తున్నామన్న అనుభూతి కలిగించినా టిల్లు పాత్ర చేసే అల్లరితో అదంతా కొట్టుకుపోతుంది. ఇక ద్వితీయార్ధం షేక్ మహబూబ్ అలీని పట్టుకునే మిషన్ నేపథ్యంలో సాగుతుంది. అంత పెద్ద క్రిమినల్‌ను చంపడానికి టిల్లులాంటి సాధారణ వ్యక్తితో ఎలాంటి సాహసాలు చేయిస్తారన్న ఆసక్తి అందరిలోనూ కలుగుతుంది. నిజానికి ఆ ప్రయత్నం మరీ అంత థ్రిల్లింగ్‌గా సాగకున్నా ఎక్కడా బోర్ కొట్టించదు. టిల్లు పాత్రలో సిద్ధు జొన్నలగడ్డ తనదైన నటనతో మరోసారి కట్టిపడేశాడు. లిల్లీ పాత్రలో అనుపమ తెరపై చాలా హాట్‌గా కనిపించింది. లిప్‌లాక్‌ల విషయంలో మొహమాట పడకుండా నటించింది. టిల్లు తల్లిదండ్రుల పాత్రలూ నవ్వులు పంచాయి. రాధిక పాత్రలో నేహా శెట్టి అతిథిలా తళుక్కున మెరిసింది. అలాగే ప్రియాంక జవాల్కర్ కూడా ఓ చిన్న పాత్రలో మెరిసింది. సినిమాలోని రెండు పాటలు తెరపైనా కనువిందు చేస్తాయి. భీమ్స్ నేపథ్య సంగీతం చక్కగా కుదిరింది. కూర్పు బాగా కుదిరింది. నిడివి తక్కువ ఉండటం కలిసొచ్చే అంశం. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.

స్పోర్ట్స్

# హార్దిక్‌కు ఉద్వాసన!

## రోహిత్‌ను కాదని ముంబై కెప్టెన్‌గా తెరపైకి కొత్త పేరు!

ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబై ఇండియన్స్ కు ఈ సీజన్ లో ఏదీ కలిసి రావడం లేదు. ఓ వైపు వరుస ఓటములు, మరోవైపు కెప్టెన్సీ సమస్యలు ఆ జట్టు ఆటతీరుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ముంబై జట్టు ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఆ మ్యాచ్ లో ముంబై



బౌలర్లను చితక బాదుతూ ఎస్ఆర్‌హెచ్ ఏకంగా 277 పరుగుల రికార్డు స్కోర్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్కోరు ఇదే. జస్ ప్రీత్ బుమ్రా, కోయెట్జీ, పీయుష్ చావ్లా, హార్దిక్ వంటి స్టార్ బౌలర్ల ఉన్న ముంబై ఇలాంటి చెత్త రికార్డును మూటగట్టుకోవడం ఆ జట్టు ఫ్యాన్స్ ను తీవ్రంగా నిరాశపర్చింది. అదే సమయంలో కెప్టెన్ గా హార్దిక్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలను ముంబై ఓటమికి కారణంగా చూపిస్తున్నారు. బుమ్రా వంటి స్టార్ బౌలర్ ను కాదని హార్దిక్ మొదటి ఓవర్ లో బంతి తీసుకోవడం సరికాదంటూ మాజీ క్రికెటర్లు మండి పడుతున్నారు. దీంతో పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలంటూ డిమాండ్లు వస్తున్నాయి. మళ్లీ రోహిత్ శర్మకే పగ్గాలు అప్పజెప్పాలంటూ విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. మరోవైపు వరుస ఓటముల కారణంగా హార్దిక్ పాండ్యాపై ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ కూడా గుర్రుగా ఉన్నట్లు వస్తున్నాయి. కెప్టెన్సీ విషయంలో పునరాలోచిస్తున్నట్లు సమాచారం. పాండ్యా స్థానంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు ముంబై సారథ్య బాధ్యతలు కట్ట బెట్టే యోచనలో ఫ్రాంఛైజీ యాజమాన్యం భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి రాబోయే రోజుల్లో ముంబై ఇండియన్స్ టీమ్ లో ఎలంటి మార్పులు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి. కాగా తదుపరి మ్యాచ్ లో ఏప్రిల్ 1న వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్, ఏప్రిల్ 7న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 11న స్వదేశంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనూ, ఏప్రిల్ 14న వాంఖడేలో పంజాబ్ కింగ్స్‌తోనూ తలపడనుంది. అంటే ఆ జట్టు తమ సొంత మైదానంలో వరుసగా 4 మ్యాచ్‌లు ఆడనుంది.



## గేల్, డివిలియర్స్ రికార్డులపై కన్నేసిన కోహ్లీ

సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున కీలక పాత్ర పోషించనున్నాడు. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో కోహ్లీకి చరిత్ర సృష్టించే అవకాశం లభించనుంది. %=జదీ% తరఫున మొత్తం 239 %ఖూా% మ్యాచ్‌లలో 237 సిక్సర్లు కొట్టాడు 35 ఏళ్ల విరాట్ కోహ్లీ. ఇప్పుడు ఇదే బెంగళూరు తరఫున క్రిస్ గేల్ 239 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టడానికి, అలా చేసిన మొదటి క్రికెటర్‌గా అవతరించడానికి కోహ్లీకి కేవలం మూడు సిక్సర్లు అవసరం. %=జదీ% తరఫున 85 %ఖూా% మ్యాచ్‌ల్లో గేల్ 239 సిక్సర్లు బాదాడు. అలాగే %ూదీ% డివిలియర్స్ 156 %ఖూా% మ్యాచ్‌లలో 238 సిక్సర్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం ఈ మ్యాచ్ లో కింగ్ కోహ్లీ సరికొత్త రికార్డును లిఖించే అవకాశం ఉంది. ఇప్పటివరకు, గేల్, డివిలియర్స్, కోహ్లీ, కీరన్ పొలార్డ్, రోహిత్ శర్మ మరియు %మీూ% ధోనీ మాత్రమే ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే %ఖూా%లో ఒక జట్టు కోసం 200 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు కొట్టగలిగారు. ఇక కోల్ కతా నైట్ రైడర్స్ విషయానికి వస్తే.. లెజెండరీ వెస్టిండీస్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ కనీసం మూడు సిక్సర్లు బాదగలిగితే ఎలైట్ జాబితాలో చేరే అవకాశం ఉంది. అతను %ఖఖ=% ఫ్రాంచైజీ తరఫున 106 %ఖూా% మ్యాచ్‌లలో 197 సిక్సర్లను బాదాడు. సిక్సర్ల రికార్డుతో పాటు కేకేఆర్ తరఫున ఐపీఎల్‌లో 100 వికెట్లు పూర్తి చేసే అవకాశం కూడా రస్సెల్‌కు ఉంది. ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, సుయేష్ ప్రభుదేశాయ్, గ్లెన్ మాక్స్‌వెల్, కామెరాన్ గ్రీన్, దినేష్ కార్తీక్, అనుజ్ రావత్, కర్ణ్ శర్మ, లక్కీ ఫెర్గూసన్, మయాంక్ డాగర్, మహ్మద్ సిరాజ్

## ప్రపంచంలో రాట్ కోహ్లి బెస్ట్ ప్లేయర్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2024లో స్టార్ స్పోర్ట్స్ కామేంటేటర్ గా వ్యవహరిస్తున్న అతను.. వరల్డ్‌క్రికెట్‌లో ఎవరు బెస్ట్ క్రికెటర్ అన్నది చెప్పాడు. గురువారం జరిగిన రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రీ మ్యాచ్ షోలో పాల్గొన్న స్టీవ్ స్మిత్ కు ఓ ప్రశ్న ఎదురైంది. వరల్డ్‌క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్ ఎవరన్న ప్రశ్నకు స్మిత్.. వెంటనే ఏమీ ఆలోచించకుండానే భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి అని చెప్పేశాడు. కోహ్లి ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్ అని అన్నాడు. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. విరాట్ కోహ్లి వరల్డ్ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. బరిలోకి దిగాడంటే.. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడమే. తాను క్రీజులో ఉన్నంత సేపు బౌలర్లకు భయమే. ఇదిలా ఉంటే.. విరాట్ కోహ్లి ఎన్నో అరుదైన ఘనతలను సాధించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన సచిన్ టెండూల్కర్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. కోహ్లి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగుల స్కోరర్‌గా నాలుగో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్-2024 సీజన్‌లోనూ దుమ్ములేపుతున్నాడు. ఈసారి కప్ కొట్టాలని కసితో కోహ్లీ ఆడుతున్నట్లుగా ఉంది.. అతని ఆట తీరు చూస్తుంటే.





## డగౌట్ కే పరిమితమయ్యాడు


ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ ప్లేయర్ పృథ్వీ షా గురించి తెలియని వారుండరు. క్రీజులో ఉన్నంతసేపు ఫోర్లు, సిక్స్ లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతాడు. అలాంటిది.. తాజాగా జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో అతను మ్యాచ్ ల్లో కనపడటం లేదు. కేవలం డగౌట్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన యువ ఆటగాడు రికీ భుయ్ కు అవకాశం కల్పించారు. గురువారం రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఓటమితో ఢిల్లీకి ఇది రెండో ఓటమి. అయితే.. జట్టులో పృథ్వీ షాకు స్థానం కల్పించకపోవడంపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ టామ్ మూడీ తప్పుబట్టారు. పృథ్వీ షా మంచి ఆటగాడు.. అతనికి అంతర్జాతీయ స్థాయిలో ఆడిన అనుభవం ఉంది. అలాంటిది.. డగౌట్ లో ఎందుకు కూర్చోబెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. గత సీజన్ లో రాణించలేకపోయినప్పటికీ.. ఈ సీజన్ లో కూడా రాణించలేడన్న నమ్మకం ఏముందన్నాడు. డగౌట్ లో కూర్చోపెడితే ఏమస్తుంది.. క్రీజులోకి పంపితేనే కదా సత్తా తెలిసేదని మూడీ పేర్కొన్నాడు. పృథ్వీ షా చాలా డేంజరస్ క్రికెటర్.. అతనికి అవకాశాలు ఇవ్వలన్నాడు. కాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ తన తర్వాతి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడనుంది. ఆ మ్యాచ్ లోనైనా పృథ్వీ షాకు అవకాశమిచ్చి తొలి విజయాన్ని నమోదు చేస్తారో లేదో చూడాలి.

## అంపైర్‌తో పాంటింగ్, గంగూలీ వాగ్వాదం



ఐపీఎల్ 2024లో భాగంగా.. రాజస్థాన్-ఢిల్లీ మధ్య గురువారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 184 పరుగులు చేసింది. రాజస్థాన్ తరుపున రియాన్ పరాగ్ (84) పరుగులు చేసి జట్టుకు స్కోరును అందించాడు. కాగా.. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. రెండు బంతులు పడగానే ఢిల్లీ కోచ్ రికీ పాంటింగ్, క్రికెట్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో.. కాసేపు మ్యాచ్ ను నిలిపివేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. రాజస్థాన్ రోవ్‌మన్ పావెల్‌ను రంగంలోకి దించడంతో గందరగోళం ఏర్పడింది. డగౌట్‌లో ఉన్న పాంటింగ్ ఇది చూసి చేతులు పైకెత్తి అంపైర్ వైపు చూపించాడు. ఆ సమయంలో నాలుగో అంపైర్ పాంటింగ్ వద్దకు వెళ్లి పరిస్థితిని వివరిస్తూ కనిపించాడు. అంపైర్ పాంటింగ్‌కు నిబంధనలను వివరించేందుకు ప్రయత్నిస్తుండగా, గంగూలీ కూడా వచ్చి అంపైర్‌తో నిబంధనలను చర్చిస్తూ కనిపించాడు. నిజానికి.. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం గురించి పాంటింగ్ అయోమయంలో ఉన్నాడు. ఆతిథ్య జట్టు బట్లర్, షిమ్రాన్ హెట్మెయర్, ట్రెంట్ బౌల్ట్ రూపంలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ముగ్గురు విదేశీ ఆటగాళ్లను మాత్రమే ఉంచింది. ఈ క్రమంలో.. జట్టు ఒక విదేశీ ఆటగాడిని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉంచవచ్చు. రాజస్థాన్ రాయల్స్ కూడా అదే చేసింది. రాజస్థాన్ ఇంపాక్ట్ ప్లేయర్ నాంద్రే బెర్గర్. కానీ అతను ఫీల్డింగ్ కోసం రోవ్‌మన్ పావెల్‌ను రంగంలోకి దించింది. రియాన్ పరాగ్ స్థానంలో అతను ప్రత్యామ్నాయంగా వచ్చాడు. రాజస్థాన్ ఐదుగురు విదేశీ ఆటగాళ్లను రంగంలోకి దింపిందని పాంటింగ్ భావించాడు. దీనిపై తీవ్ర స్థాయిలో అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు.ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. మ్యాచ్ సమయంలో నలుగురు విదేశీ ఆటగాళు ఒక జట్టులోని పదకొండు మందిలో ఆడవచ్చు. ఆ సమయంలో.. రాజస్థాన్ మ్యాచ్‌లో బర్గర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా చేర్చుకుంది. కానీ ఫీల్డ్‌కి ఫీల్డ్‌కి రాలేదు. అటువంటి పరిస్థితిలో ఫీల్డింగ్ సమయంలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు మాత్రమే మైదానంలో ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, ఢిల్లీ ఫీల్డింగ్ కోసం పావెల్‌ను మైదానంలోకి పిలిచింది. ఆ తర్వాత.. ఫోర్త్ అంపైర్ మదగోపాల్ కుప్పురాజ్ మళ్లీ పాంటింగ్‌కు టీమ్ షీట్ చూపించాడు. బర్గర్ ఒక ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చాడు.. పావెల్ కాదని చెప్పాడు. రాజస్థాన్ బర్గర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నప్పటికీ అతను గ్రౌండ్ లోకి రాలేదు. అప్పుడు రాజస్థాన్ తరపున ముగ్గురు విదేశీ ఫీల్డర్లు మాత్రమే రంగంలో ఉన్నారు. ఈ విషయంలో ఢిల్లీ కోచ్ తొందరపడి అంపైర్ తో వాగ్వాదానికి దిగాడు.

## వదిన తర్వాత నేనే అయి ఉంటాను



గత ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్-చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్స్ లో తలపడ్డాయి. అయితే.. ఆ మ్యాచ్ ను విజేతగా నిలపడంలో రవీంద్ర జడేజా ఆడిన ఆటతీరు వల్లే.. చివరి ఓవర్ లో జడేజా బౌండరీలు కొట్టి ఫైనల్ లో గెలిపించాడు. దీంతో.. ఎంఎస్ ధోనీ ఆలింగనం చేసుకుని.. పైకి ఎత్తుకున్నాడు. కాగా.. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే.. తాజాగా.. ఓ ఇంటర్వ్యూలో జడేజా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సాక్షి (ధోనీ భార్య) వదిన తర్వాత 'కెప్టెన్ కూల్' ఎత్తుకొన్న ఏకైక వ్యక్తిని నేనే అయి ఉంటాను" అని సరదాగా జడేజా వ్యాఖ్యానించాడు. తమ క్రికెట్ జీవితంలో ఐపీఎల్ 2023 గుర్తుండిపోతుందని తెలిపాడు. ఛాంపియన్‌గా ఐదోసారి టైటిల్‌ను అందుకోవడం చిరస్మరణీయమని జడేజా పేర్కొన్నాడు. అంతేకాకుండా.. గత సీజన్ ఫైనల్‌లో గెలుపొందిన తర్వాత 'ఈ కప్ కేవలం ధోనీ కోసమే'అని జడేజా అన్నాడు.కాగా.. ఈ సీజన్ లో సీఎస్కే ఫ్రాంఛైజీ కొత్త కెప్టెన్ ను నియమించింది. ధోనీ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ కు బాధ్యతలు అప్పజెప్పింది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్ ల్లోనూ చెన్నై గెలుపొందిన సంగతి తెలిసిందే. మొదటి మ్యాచ్ ఆర్సీబీతో తలపడగా.. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక.. చెన్నై తర్వాతి మ్యాచ్ మార్చి 31న ఢిల్లీతో తలపడనుంది.

## అమెరికా క్రికెట్ జట్టులో హైదరాబాద్ అమ్మాయికి చోటు



అమెరికా మహిళల జాతీయ క్రికెట్ జట్టులో హైదరాబాద్ కు చెందిన ఇమ్మడి సాన్వికి స్థానం లభించింది. యూఏఈలో జరగనున్న ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ లో ఆమె అమెరికా జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. కాగా.. 2020లో యూత్ క్రికెట్ అసోసియేషన్ కాలిఫోర్నియా తరఫున సాన్వి అరంగేట్రం చేసింది. సాన్వి రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్ ఆల్ రౌండర్. క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన నాలుగేళ్లలోనే ఆమె జాతీయ జట్టుకు ఆడబోతోంది. ఇమ్మడి సాన్వి కుటుంబం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండికి చెందినది. అయితే 1997లో అమెరికాకు వెళ్లిపోయిన సాన్వి ఫ్యామిలీ.. కాలిఫోర్నియా రాష్ట్రంలో సెటిలైంది. కాగా.. ఆమె తండ్రి రమేష్ ప్రస్తుతం సిస్కో సిస్టమ్స్ లో కన్సల్టెంట్ గా పని చేస్తున్నారు. సాన్వీ కూడా హైదరాబాద్ కే చెందిన ఐసీసీ లెవల్ 3 కోచ్ జగదీశ్ రెడ్డి కోచింగ్ లో శిక్షణ తీసుకుంది. 2020లో సాన్వీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించింది. కాలిఫోర్నియాలోని సాన్ రామన్ యూత్ క్రికెట్ అసోసియేషన్ టీమ్ తరఫున ఆడింది. ఆ తర్వాత ఎంఎల్‌సీ జూనియర్ లీగ్ లో కాలిఫోర్నియా అండర్ 15 జట్టుకు కెప్టెన్ గానూ వ్యవహరించింది. ఇదిలా ఉంటే.. సాన్వి సాన్ డీగో టీ20 టోర్నీలో 10 వికెట్లు సాధించింది. ఆ తర్వాత యూఎస్ నేషనల్ సెలక్షన్స్ టోర్నీలో 9 వికెట్లు తీసుకొని నేషనల్ టీమ్ కు సెలక్ట్ అయింది. కాగా.. సాన్వీ ఇప్పటి వరకూ మొత్తం 145 మ్యాచ్ లు ఆడి 819 పరుగులు చేసింది. అంతేకాకుండా 77 వికెట్లు తీసుకుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com